THE ANDHRA PATRIKA-MADRAS.

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : మూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

3 కు 261

సిద్ధముగా నున్నవి! సిద్ధముగా నున్నవి!
హకల్ బెరీపిన్
(మార్క్ ట్వేన్) వెల రు. 2-0-0
అనువాదం : నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 100 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. గురువారం 10-7-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

'వంశధార ప్రాజెక్టు పరిశోధనను నిలిపివేయడం అన్యాయం'

భూమి అమరకం విధాన సంస్కరణలు

ఏ. ఐ. సి. సి. ప్రశ్నావళి

న్యూఢిల్లీ, జూలై 8: తమ ప్రాంతాల్లో భూమి సమస్యను గూర్చి వివరాలు సేకరించాలని కోరే లేఖను ఏ. ఐ. సి. సి. కార్యాలయంవారు నేడు వివిధరాష్ట్రాలందలి కాంగ్రెసు శాసనసభ్యులకు పంపినారు. జమీందారీ రద్దుకు చేసిన లేదా చేయదలచుచున్న చట్టాలను గూర్చి, కూస్యాములకు యిచ్చే పరిహారంగూర్చి, వ్యవసాయ ఋణ విమోచన గూర్చి భూమి పంపకం గూర్చి సమాచారం తెలపాల్సిందని ఈ ప్రకటనలేఖలో కొందువరచిన ప్రశ్నావళి కోరుతున్నది. పాకబడిపోయిన భూమి అమరకపు పథకాలు-కౌలు భూమికి లేకుండా చేస్తామని కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక చేసిన ప్రకటనను, వాగ్దానాన్ని అమలు చేయడానికిగాను యిట్టివర్యగైకొనబడినదని లేఖ తెలుపుతున్నది.

కాంగ్రెస్ కార్యవర్గంలో ఐదుగురు కొత్తసభ్యులు

రామానందతీర్థ, నిజలింగప్ప, గాడ్గిల్, ఖండూభాయి దేశాయి ప్రభృతుల నియామకం

న్యూఢిల్లీ జూలై 8: కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు నెహ్రూ నేడు 5 గురు కొత్త సభ్యులను కాంగ్రెసు వర్కింగు కమిటీలో నియమించారు; ఇప్పుడు సభ్యులుగావున్న లాల్ బహద్దూర్ శాస్త్రి, గుల్జారీలాల్ నందా, వి. ఎన్. హీరేగౌరల రాజీనామాలను అంగీకరించారు.

కొత్తసభ్యులు శ్రీయుతులు గాడ్గిల్ బల్వంతరాయ్ మెహతా, ఖండూభాయ్ దేశాయ్, ఎస్. నిజలింగప్ప, స్వామిరామానంద తీర్థాగారలు.

శ్రీనివాస మల్లయ్యగారికి తోడు శ్రీ బల్వంతరాయ్ మెహతా గూడా కాంగ్రెసు కార్యదర్శిగా వుంటారు.

ఈ మార్పులను ప్రకటిస్తూ కాంగ్రెసు అధ్యక్షులు ఇలా చెప్పుతున్నారు: కేంద్రంలోను, రాష్ట్రాలలోను కొత్త ప్రభుత్వాలు యేర్పడినప్పుడు కొంతమంది కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు మంత్రులయ్యారు. ఇందువల్ల కాంగ్రెసు నిబంధనావళిలో నిర్వచించబడిన నిష్పత్తి కంటె యెక్కువమంది మంత్రులు కాంగ్రెసు కార్యవర్గంలో వుండం తటస్థించింది. మొత్తం సభ్యులలో మంత్రుల సంఖ్య 1/8 కు మించగూడదని కాంగ్రెసు నిబంధనావళి తెలుపుతున్నది. ఈ కారణంవల్ల కార్యవర్గాన్ని సంపూర్ణంగా పునర్నిర్మించాలని ఆశించి వుంటిని ఇందువల్ల మార్పుచేయడంలో ఆలస్యమైంది. అ. భా. కా. కమిటీ వచ్చే ఆగస్టులో సమావేశమవుతున్నది. వర్కింగు కమిటీ పునర్నిర్మాణం దీనియందే ఆలోచించడానికి అది తగిన సమయంగా వుంటుంది. వినప్పటికీ, ఈమధ్యకాలంలో పైతం నిబంధనకు వ్యతిరేకంగా జరగడం వాంఛనీయం కాదని తలుస్తున్నాను.

న్యూఢిల్లీ జూలై 8: భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం విషయమై కమ్యూనిస్టు సభ్యుడు ప్రతిపాదించిన తీర్మానం పై జూలై 12 తరిగి చర్చ జరుగుతుందని డిప్యూటీ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు నేడు ప్రజాసభలో ప్రకటించారు.

బడ్జెట్ పై అసెంబ్లీ చర్చలో పాతపట్టుం ప్రతినిధి విమర్శ

రాయలసీమను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచనలు

"కొత్తపన్నుల ఉపసంహరణ సాధ్యం కాకపోతే సవరించడమైనా అవసరం"

మద్రాసు, జులై 9: మద్రాసు అసెంబ్లీవారు బడ్జెటుపై 5 వ రోజున చర్చచేసినప్పుడు ఇవాళ చాలామంది శాసన సభ్యులు కొత్తపన్నులను ఉపసంహరించుకోవాలనీ, లేదా సవరించాలనీ కోరారు. విశాఖజిల్లాసభ్యులు పలువురు వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్రతనయ, శారద, వరాహానదుల ప్రాజెక్టుల నిర్మించాలని అన్నారు. ప్రశ్నల కాలానంతరం డెప్టీస్పీకరు వి. భక్తవత్సలనాయుడుగారు సభాధ్యక్షత వహించారు.

శ్రీతిరిమెల నాగిరెడ్డి (కమ్యూనిస్టు-అనంతపురం) "బడ్జెటును పొమాన్యులు గూడా అర్థం చేసుకోవాలి. అంటే ఇప్పటి వికృత స్వరూపాన్ని, ఆకారాన్ని మార్చాలి. పథలో చర్చ జరగడానికి పూర్వమే సభ్యులకు, ప్రజలకు విమర్శనార్థం బడ్జెటును ప్రకటించాలి. ఈ ఏడాదికో, మందు అయిదేళ్లకో ఈ ఈ పనులు ఖండితంగా చేస్తామని చెబితేగాని ప్రజలను తగిన త్యాగాలను చెయ్యమని అడగటానికైనా వీలు ఉండదు. కొద్దికాలంలో అభ్యుదయ కార్యాలను పొధించిన దేశాల బడ్జెటును చూచిఅయినా నేర్చుకోవచ్చు.

శ్రీ రాజాజీ: అవి స్వతంత్రరాజ్యాలైఉండాలి?

శ్రీ నాగిరెడ్డి: అవును. మనకన్న మూడేళ్లక్రితమే బాగా ప్రజలకుతిండి పెట్టగలుగుతున్న దేశాలు ఉన్నవి. మనకు మూడు కోట్ల లోటు ఉన్నది. 50 లక్షలు సిమెంటు కాంక్రీటురోడ్డు వేసేబదులు ముందు మౌమప్రాంతాలకు ఈధిధని వినియోగించుకోవచ్చు. చిన్న ఉద్యోగులనుగాక పెద్ద ఉద్యోగులను అవసరమైనవారిని తీసివెయ్యవచ్చు. మనది బీదదేశంఅయినప్పుడు దుబారా తగ్గించి అవసర ఖర్చును మాత్రమే చెయ్యాలి. మౌమప్రాంతాల శ్రేయస్సుకు ప్రభుత్వం ఏమీ ప్లానువేసి పని చెయ్యడంలేదు. ఈరాజాజీప్రభుత్వమే మరో అయిదేళ్లు రాజ్యంచేస్తే రాయలసీమలో మరో పెద్దతుమం రావచ్చు.

"పారిశ్రామికంగా రాయలసీమ సెంటో బాగుచెయ్యవచ్చు. లాభసాటి గాకపోయినా నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించాలి. గనులనిమిత్తం భూగర్భ శాస్త్రపరిశోధన చేయించి వాటిని పని చేయించాలి. విశాఖపట్నం, రాయలసీమ, దక్షిణ ఆర్కాటు మున్నగు వెనుకపడిన ప్రాంతాలను ముందుకు తేవాలి. ప్రజలు తిండిలేక చస్తున్నారు. అకాలమూ తింటున్నారు. వారి క్షామబాధను నివారించవచ్చు. ఆదాయాన్ని వృద్ధిచేసి, వారి జీవన ప్రమాణాన్ని పెంచాలి. భూమిని పంపకం చెయ్యాలి. అప్పుడు దేశాన్ని వ్యావసాయికంగాను, పారిశ్రామికంగాను అభ్యుదయమార్గానపోగలదు. ఈ కొత్త పన్నులలో నిమిత్తం లేకుండా వ్యవహరించాలి. ఈ బిల్లులలో తగు మార్పులు చెయ్యాలి.

డా॥ సుందరం రామచంద్రన్ [కాంగ్రెసు-ఆకూరు] "ప్రజలదార్శ్యం పెరగకపోవటంలేదు. భోజన పద్ధతులు మారాలి. 100-కి పదశాతంలు మనకు ఆహారధాన్యాలలోటు ఉన్నదంటున్నారు. దంపుడు బియ్యాన్ని ప్రోత్సహిస్తే ఆలోటులో 6 మొదలు 12% వరకు భర్తీగాగలదు. ఇది తిరువాంకూరులో అమలుచేయగా మంచి ఫలితాలు కనిపించినయి. ధాన్యం మరలు

(3-వ పేజీ చూడుడు)

'పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లాను తొలగించాలి'

కరాచీ సనాతన ముస్లింల ఆందోళన

కరాచీ, జులై 8: కాదియానీ ముస్లిం తెగకు చెందిన మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్‌నుపాకిస్థాన్ విదేశాంగ పదవినుంచి డిస్మిస్ చేయాలని నిన్నరాత్రి కరాచీ ప్రజలు 25 వేలమందికిపైగా సమావేశమై తీర్మానించారు. కాదియానీ తెగను ముస్లిమేతర మైనారిటీగా నిర్ణయించవలసిందని కూడా వారు హెచ్చరించారు.

ఈసభలో తూర్పు పాకిస్థాన్ జమయత్ ఉల్ ఉలేమా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ హమీద్ బదయానీ అనేక మంది ఉలేమాలూ ప్రసంగించారు.

పంజాబ్ మాజీ ప్రధాని మాందోట్ నవాబు ఈసమావేశానికి హాజరయినవారిలో ఒకరు.

కాదియానీ తెగ (దీనినే అహమ్మదీయా తెగ అని కూడా అంటారు) ఇటీవల వార్షికసమావేశాలు జరుపుతుండగా ఇతర ముస్లింలు వాటి మీద దాడిచేసి, అందులో ఉపన్యసిస్తున్న జఫ్రుల్లాఖాన్‌ను కరాచీ బయటకు పారదోలివేశారు. ఆతరవాత కాదియానీలను ముస్లిమేతరులుగా ప్రకటించవలసిన దంటూ ఆహార్లు మొదలైన వార్లు విపరీత ఆందోళన సాగిస్తున్నారు.

జఫ్రుల్లాఖాన్ పాకిస్థానుకు వెళ్లేముందు ఇండియా ఫెడరల్ కోర్టు న్యాయమూర్తిగా ఉండేవారు.

మాస్కోలోని భారత రాయబార కార్యాలయం

మాస్కో, జూలై 8: మాస్కోయందలి భారత రాయబారవర్గం కార్యాలయం వున్న భవనాన్ని ఖాళీ చేయాల్సిందని సోవియటు ప్రభుత్వం నోటీసిచ్చింది. ఈ భవనమున్నప్రాంతాన్ని పునర్నిర్మిస్తుండడంవల్ల ఇట్టి నోటీసు యిచ్చారు. 6 నెలల నోటీసివ్వడం నూమూలే. భారత రాయబారవర్గానికి మరొక భవనం చూపుతారని ఆ కార్యాలయ ప్రతినిధి తెలిపాడు. వాలు గండ్లలో భారతరాయబారవర్గ కార్యాలయం తూడుసార్లు మారింది. అమెరికన్ రాయబారవర్గం వున్న భవనాన్ని గూడా ఖాళీ చేయాల్సిందని 6 నెలల నోటీసిచ్చారు. ఈ భవనం మాస్కో విశ్వవిద్యాలయానికి కావాలని తెలిపారు.

ఫిలిప్పీన్, భారత దేశాల స్నేహసంధి

11-వ తేదీన సంతకాలు

మనీలా జూలై 8: ఇండియా-ఫిలిప్పీన్ల మిత్రసంధిపై శుక్రవారం కాదు సంతకాలు జరుగుతవని ఫిలిప్పయిన్ విదేశాంగ కార్యాలయంవారు ప్రకటించారు. ఇట్టిసంధులకే ఆస్ట్రేలియా, న్యూజిలాండు, సింహళములతో చేసుకొనదలస్తున్నట్లు ఫిలిప్పీన్ ప్రభుత్వం చేసిన ఒక ప్రకటన తెలుపుతున్నది. జాతీయసేనా, ఇండోనీషియా, తాయిలాండ్లతో ఫిలిప్పయన్సు యిదివరకే యిట్టి సంధులు చేసుకొన్నది.

మద్రాసు-నెల్లూరు బస్సు ప్రమాదం

10 మంది ప్రయాణీకులకు గాయములు

మూర్పూరు పేట, జూలై 7: నిన్న పొయంత్రం మదరాసునుండి నెల్లూరు పోవు నెం 105 గవర్నమెంటుట్రాన్సు పోర్టు బస్సు నెలబల్లి అను గ్రామము వద్ద రోడ్డు ప్రక్కనయుండు ప్రతిలో కిపోయిందుచు 10 మంది ప్రయాణీకులు గాయములు తగిలినవి. యిద్దరు ప్రయాణీకులు మాత్రము గూడూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలియుచున్నది. దీనివిషయమై పోలీసువారు చర్యతీసుకొనుచున్నారు.

జులై ఆఖరులోగా కొరియాలో యుద్ధ విరమణ అవకాశం

సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ అభిప్రాయం

ఆస్లో, జులై 8: జులైనెలాఖరుకు కానీ, లేక ఆగస్టు మొదట్లోకానీ కొరియాలో యుద్ధవిరమణ ఒప్పందం కుదరవచ్చుననే అభిప్రాయాన్ని సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ నేడిక్కడ సూచించారు. అయితే ఇదికేవలం తన ఊహామాత్రమేనని ఆయనఉద్ఘాటించారు.

ఆగస్టు చివరకు కూడా ఒప్పందం కుదరకపోతే, అందరికీ తీవ్ర ఆశాభంగం కలక్క తప్పదనీ, కొరియాలో యుద్ధవిరమణ జరిగేవరకూ ప్రపంచ పరిస్థితులు కాస్త ఉపద్రవకరమే అయవ అన్నారు.

చైనాకు నెహ్రూ హితం బోధిస్తున్నట్లు అమెరికన్ వమ్మకం

వాషింగ్టన్, జూలై 8: కొరియా యుద్ధవిరమణకు చివరి ఆటంకంగా ఉన్న యుద్ధఖైదీలపరటా సమస్యపై విశ్వరాజ్యసమితికి ఇండియా ఒక ప్రతిపాదన చేసిందని లండన్‌నుంచి వచ్చిన ఒక వార్తలు అక్కడ అధికారవర్గాలు ఖండిస్తున్నారు. అయితే ఇప్పుడు యుద్ధవిరమణ ఒప్పందం చేసుకోవటం చాలా మంచిదని నచనైనాకు భారత ప్రధాని నెహ్రూ హితబోధచేయ ప్రయత్నిస్తున్నట్లు ఈ వర్గాలు భావిస్తున్నాయి. పెకింగు యుద్ధవిరమణకు ఒప్పుకుంటే ఇండియా ప్రభుత్వంమధ్యవర్తిత్వం జరపటానికి అంగీకరించవచ్చునని వీరు అభిప్రాయ పడుతున్నారు.

రష్యాపాల్గొనే ప్రమాదం

యుద్ధం చైనాకు కూడా వ్యాపించేట్లయితే రష్యా యుద్ధంలోకి దిగుతుందని పండిత నెహ్రూ ఇటీవల చెప్పిన హెచ్చరికమీద వీరు వ్యాఖ్యానించటానికి నిరాకరిస్తున్నారు. కొరియాలో సమితి లక్ష్యాలు మారలేదనీ, యాబా విద్యుచ్ఛక్తి కేంద్రాలపై కాదులు జరిపేటప్పుడు అని కొరియా పరిశీలకులకు లోపలే ఉండేట్లు జాగ్రత్త తీసుకోబడ్డదని చెపుతున్నారు.

కొరియాకు అమెరికానుంచి కరాచరి కెట్ ఫైటర్ విమానాలను తీసుకుని వెళ్లేపథకంవల్ల అక్కడ మిత్రసేనలు చాలా బలపడగలవని అమెరికన్ విమానశాఖా సహాయమంత్రి గిల్‌పాట్రిక్, కాంగ్రెసు విమానసేనాని ఎవరల్ వ్యెనింగులు నేడు ట్రూమానకు తెలియజేశారు. కమ్యూనిస్టులు మంచూరియాలో పెద్ద ఎత్తున విమానబలాన్ని చేరుస్తున్నారనీ, అయితే, దానిని మిత్రసేనలమీద వారు ఇప్పట్లో ఉపయోగించే సూచన కనిపించటం లేదనీ వాళ్లు అన్నారు.

కంచెలమ్మచెర్వుమరమ్మతు

పని విరమించలేదని అసెంబ్లీలో పబ్లిక్ వర్క్స్‌మంత్రి రంగారెడ్డిగారి ప్రకటన

మదరాసు జూలై 9: మదరాసు అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల సందర్భంలో రాయచోటి తాలూకాలోని కంచాలమ్మ చెరువు మరమత్తు పని నిర్వహణను ప్రభుత్వం మానుకోలేదనీ, అవిషయం ఆలోచనలో ఉన్నదని పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఎన్. రంగారెడ్డిగారు శ్రీ వై. ఆదినారాయణరెడ్డిగారు వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆచెరువు మరమత్తుపని మౌమనివారణ పనిగా తీసుకోరాదా అని శ్రీ ఆదినారాయణరెడ్డిగారు అడుగగా సేర్పురులైన పనివారు తగినంత మంది లేని కారణమున మౌమనివారణ పనిగా కూడా దానిని నిర్వహించుటకు సాధ్యపడలేదని మంత్రిగారు అన్నారు.

శ్రీతిమ్మారెడ్డిగార్లు ఈ చెరువు మరమత్తు పని విషయమై దాదాపు 50 యేండ్లనుండి ఆలోచనలో నుండికూడా ప్రభుత్వం రెండుకు ఒక నిర్ణయానికి రాలేదు?

సు:- 1929 లో యీ స్కీము విషయాలు పరిశీలించడమైన. తగినంత జలాధారంలేదని స్కీము నిర్వహణకు అయ్యే రూ 8 లక్షలు వ్యయానికి తగిన ప్రతిఫలము లేదని అపుడు మానివేయబడింది. మళ్లీ 1949 లో ఎస్టిమేటు రూ 7 లక్షలనుపని అంచనా వేయబడింది. సాధారణ ఇరిగేషనుపనిగాకాకుంటే మౌమనివారణపనిగా దీనిని ఎంతవరకు నిర్వహింపవచ్చునపే విషయం ఆలోచనలో ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- స్కీములను పలుమారు పరిశీలన చేసేటప్పుడు ఎస్టిమెట్లను ప్రతిమారు పెంచుతూ పరిణామ ప్రతిఫలం రాదని స్కీమును మానివేయడం ప్రభుత్వం విధానమా?

సు:- వెనుక 1927 లో పరిశీలించినపుడు స్కీముకు రూ 8 లక్షలు ఎస్టిమేటు వేయబడింది. 1949 లో ఎస్టిమేటు పరాజముగానే రూ 7 లక్షల వరకు పెంచ్చింది. ఎస్టిమేటు ఎక్కువైందనే కారణంతో స్కీమును మానివేయడం ప్రభుత్వం పద్ధతికాదు.

శ్రీ టి. నాగిరెడ్డి:- రాయలసీమ ప్రాంతాలు మౌమునకు గురి అయియున్నందున ప్రతిఫల మేమాత్రం లెక్కకు తీసుకోకుండా పనులు నిర్వహించడం అవసరంకాదా?

సు:- ఇరిగేషను పనులు నిర్వహించేటప్పుడు ప్రతిఫలం ఆలోచిస్తాము- మౌమనివారణ పనులను ప్రతిఫలము లేకుండానే నిర్వహింపబడ గలవు.

మౌమప్రాంతాలలో తలపెట్టే యిరిగేషను పనులకు ఒక నిర్దిష్టమైన ప్రతిఫలం రావాల్సిన నిమ్కర్షలేదని మంత్రిగారు శ్రీ పి. రామమూర్తిగారి ఉపప్రశ్నకు సమాధానం చెప్పారు.

నూలు పంపకంపై కంట్రోలు తొలగింపు

చిల్లర వర్తకులు నూలును పరాసరిగా వినియోగదార్లకు చేసే అమ్మకాలమీద కంట్రోలును 3 మాసాల వరకు తొలగించబడిందని మిల్లులు కూ కాకతీయంచార్లకు ధరతగ్గించే ఉద్దేశ్యంలో చేనేత మగ్గాలకు ప్రత్యేకించిన నూలులో పరిశాగం సేరుగా వాడకం దార్లకి అమ్మునట్లు చేయవచ్చు నా అనే సంగతికూడా ఆలోచించబడుతోందని పరిశ్రమల మంత్రి డా॥ యు. కృష్ణరావుగారు శ్రీ ప్రగడకోటయ్య

(3-వ పేజీ చూడుడు)

దక్షిణాఫ్రికా పత్రికల అభూతకల్పన భారత ప్రభుత్వ ఖండన

న్యూఢిల్లీ, జూలై 8: భారతదేశము నకు వచ్చే దక్షిణ ఆఫ్రికన్ల యెడల లేదా, భారతదేశంనుండా వెళ్లుతూ వున్న దక్షిణఆఫ్రికన్లయెడల నిరాదరణ చూపుతున్నారని ద. ఆఫ్రికా పత్రికలు ప్రకటిస్తున్న వార్తలు అబద్ధములని నేడు భారతప్రభుత్వంవారు ప్రకటించారు.

ఈసందర్భమున భారత వైదేశికశాఖవారు ఈక్రింది ప్రకటన చేశారు. ఈ ఆరోపణలు కేవలము నిరాధారములు. భారతదేశంలో ప్రవేశించే అనుమతి పత్రానికి దక్షిణఆఫ్రికా పౌరులు కొంత రుసుము చెల్లించాల్సి వుంది. ఇట్టిబుసుమును భారతదేశం నుండి దక్షిణఆఫ్రికా వెళ్లే భారతీయులనుండి గూడా దక్షిణఆఫ్రికా ప్రభుత్వం వసూలుచేస్తున్నది. ఇంతకు మునుపే దక్షిణ ఆఫ్రికనులయెడల దయట్టి వివక్షతా చూపడంలేదు. తమ్ము నిరాదరణతో చూచినట్లు భారతప్రభుత్వానికి ఫిర్యాదులేమీరాలేదు. ద. ఆఫ్రికాకు వెళ్లే భారతీయులయెడల వివక్షత చూడడంలేదనే నమ్మకాన్ని దక్షిణ ఆఫ్రికా ప్రతిపక్షవర్గనాయకుడు వెల్లడించాడు. కాని ఈనమ్మకానికి ఆధారములేదు. లెక్కలనుబట్టి చూచేటప్పుడు దక్షిణఆఫ్రికాకు వెళ్లుతున్న భారతీయులయెడల ఆదేశ ప్రభుత్వము వివక్షత చూపుతున్నదని ఋజువవుతున్నది. భారతదేశం ప్రవేశించడానికి లేదా భారతదేశంనుండా వెళ్ళడానికి ద. ఆఫ్రికాపౌరుల నుండి వచ్చిన 117 దరఖాస్తులలో 5 మాత్రం నిరాకరించబడినవి. ద. ఆఫ్రికాయందలి తమ బంధువులను, మిత్రులను చూడగోరిన భారతీయులు 61 రు ద. ఆఫ్రికాలో ప్రవేశించే అనుమతి పత్రాలకై దరఖాస్తులు పెట్టారు. వీటిలో 54 నిరాకరించబడినవి."

కెనడాలో అమెరికన్ డాలర్ విలువ తగ్గుదల

మాంట్రియల్, జూలై 8: ప్రస్తుత ప్రపంచంలో అతి స్థిరమయిన ద్రవ్యంగా ఉన్న అమెరికన్ డాలర్లకుకూడా ఇప్పుడు కెనడాలో తగ్గుముఖం పెట్టవలసిన దుస్థితి ఏర్పడ్డది. ఇటీవల లావాదేవీలవల్ల అమెరికన్ డాలర్ విలువ కెనడా డాలరు కన్నా 100 కి మూడు నాణ్యగువంతులు పడిపోయింది. అందువల్ల కెనేడియన్లు ఇప్పుడు అమెరికన్ డాలర్లను తమ డాలర్లకు సమానంగా తీసుకొనటానికి నిరాకరిస్తున్నారు. అమెరికన్ యాత్రికులు విత్తులను అమెరికన్ డబ్బుతో చెల్లిస్తే, మూడు నాణ్యగు పర్సెంట్ ఎక్కువ వసూలు చేయబడుతున్నది.

అవసరమైతే కాగితాలనోట్లు అచ్చు వేయించి అయినా వ్యవహరించాలి. చైనా అలాచేసి ఉత్పత్తిని పెంచింది.

"సస్యాభివృద్ధికి భూమి సంస్కరణాశాసనం తీసుకురావాలి. ప్రజల ఆదాయాన్ని వృద్ధిచేసి, వారి జీవన ప్రమాణాన్ని పెంచాలి. భూమిని పంపకం చెయ్యాలి. అప్పుడు దేశాన్ని వ్యావసాయికంగాను, పారిశ్రామికంగాను అభ్యుదయమార్గానపోగలదు. ఈ కొత్త పన్నులలో నిమిత్తం లేకుండా వ్యవహరించాలి. ఈ బిల్లులలో తగు మార్పులు చెయ్యాలి.

గుంటూరు మునిసిపల్ అధ్యక్షుని ఎన్నిక రద్దు

ఎన్. వి. ఎల్. నరసింహారావుగారి పిటిషన్ పై హైకోర్టు తీర్పు: వెంటనేకొత్తఎన్నికకుఉత్తర్వు

మద్రాసు, జూలై 9: గుంటూరు మునిసిపాలిటీలో యిటీవల అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ సి. హెచ్. హనుమయ్యగారి ఎన్నిక క్రమంగా జరగలేదని ఆఎన్నికను జరిపిన వైస్‌ఛైర్మన్ ఎం. ఏ. సలాంగారు దురుద్దేశ్యంతో శ్రీ యన్. వి. యల్. నరసింహారావుగారి నామినేషను అక్రమంగా త్రోసివేసిన కారణంగా ఆయన తన అధికారమునుమీరి ప్రవర్తించియుండబట్టి గుంటూరు పురపాలక సంఘాధ్యక్షుని ఎన్నికను రద్దుచేస్తున్నట్లు నేడు హైకోర్టులో న్యా॥ కే. సుబ్బారావుగారు శ్రీ నరసింహారావుగారి దరఖాస్తుమీద తీర్పునెబుతూ తెలిపారు. గుంటూరు మునిసిపాలిటీ త్రివిధం యిక రెండు నెలలుమాత్రమేయున్నదిగావున అంతవరకు ఏకోఒక తంత్రోపాయములో శ్రీ నరసింహారావు అగ్రస్థుడుకాకుండా ఉండటానికి వైస్‌ఛైర్మన్ యీ తంత్రము చేసినాడని యే తగాదాను గాని ఎన్నిక ట్రిబ్యునల్ సామాన్యంగా కనీసం ఒకసంవత్సరకాలంలోగా పరిష్కరింపజాలదు గావున పిటిషనరుకు న్యాయం కలుగకేయాలంటే హైకోర్టు యీ విషయమై ప్రవేశించి కలుగచేసుకోడం అవసరమైనదని న్యాయమూర్తి శ్రీ సుబ్బారావుగారు అభిప్రాయం వెల్లడించారు.

పిటిషనరు ఖర్చులక్రింద మొదటి రెస్పాండెంటు సలాంగారు రూ 300 రెండవ రెస్పాండెంటు శ్రీ హనుమయ్యగారు రూ 300 యిచ్చాలని కూడా తీర్పు యిచ్చారు.

మొదటి రెస్పాండెంటు తరపున శ్రీ రాజాఅయ్యర్ శ్రీ యన్. రామమోహనరావు రెండవ రెస్పాండెంటు తరపున శ్రీ తన్నపరెడ్డి పిటిషనరు తరపున శ్రీ పప్పు సోమసుందరం శ్రీ జమ్ములమడక వెంకటకృష్ణశర్మగార్లు వాదించారు.

నేడే చూడండి .... సెలెక్టులో
ప్రతిదినము 3 ఆటలు: 2-30, 6 & 9-30
వాహినీవారి
మాయేశ్వరి





చౌకదనంతో
నాణ్యత
జోడింపు
కాస్సెల్స్
ఫానులు శీతల
సౌఖ్యాన్ని ఇచ్చును
మోడల్స్:
కాస్సెల్స్, ఆనంద్,
లక్కీ & ఆజాద్.
మాచవెల్ ఎలెక్ట్రికల్స్
(ఇండియా) లిమిటెడ్
హెడ్ ఆఫీస్: పోస్టుబాక్సు 1430, ఢిల్లీ.
మద్రాసు
మద్రాసు పరియాక్ పోల్‌కెర్టింగ్ పేంట్లు:
మెస్సర్సు గార్డన్ నెర్రాక్ అండ్ కో.
(మద్రాసు) లిమిటెడ్.
1/31. అత్తుపిలోట్టు, వార్డిలాం.
పోస్టుబాక్సు నం. 45, మద్రాసు.
టెలిగ్రాం అడ్రసు: 'WOODROFFE'
ఫోన్ నం. 2978 (3 లైన్లు.)

కాస్సెల్స్ టర్నింగ్ కేనన్ ఫాన్

కాస్సెల్స్ ఆసిలేటింగ్ & ఎక్స్‌పోజ్ టేబిల్ ఫాన్

కాస్సెల్స్ ఏ. సి. కెపాసిటేటర్ మోటారు

పంచాంగంతల పంచాంగం

క్రోధినామ సంవత్సర ఆషాఢ బహు తృతీయ
1952 పంచాంగం జూలై 10 గురువారం
సూర్యోదయం తృతీయ ఉ 7-20 తదితి శే 4-12
ధర్మ పా 5-18తర్వాత రా 11-47ల 1-15కు
బహుళ పంచమి జూలై 11 శుక్రవారం
సూర్యోదయం పంచమి రా 1-31 తరు ప 3-7తర్వాత
రా 9-5 ల 10-35 కు.

ఆంధ్రపత్రిక

ఒకరోజుకి యివ్వబడిన వరవడి
ప్రచురితమగు తక్క మనుజుల కగు అ
భీష్టములు నెరవేర్చుటకు కరాయుణము
వరదుర్గాపరమేశ్వరుడు కెల్లనీ-(మహాధారకము)

సంవత్సరం పంచాంగ ఆషాఢ బహు తృతీయ
గురువారం

అమ్మకాలపన్ను - మద్యనిషేధం

మద్యపాననిషేధంవల్ల ఏర్పడిన లోటును భర్తీచేయడానికి ప్రత్యామ్నాయంగా మన రాష్ట్రంలోనే అమ్మకాలపన్ను అమలుకు వచ్చింది. క్రిందటి పదిహేను సంవత్సరాలలోనూ ఈ పన్ను క్రింద రాష్ట్రప్రభుత్వ ఆదాయం క్రమంగా పెరిగింది. వర్తమాన సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వానికి దాదాపు 15కోట్ల రూపాయిల ఆదాయంవచ్చింది. అంటే ఎక్సైజు పన్ను పోవడంతో రాష్ట్రప్రభుత్వాదాయంలో ఏర్పడినలోటు ఇంచుమించు భర్తీ అయింది. మద్యపాననిషేధ కార్యక్రమం దాదాపుగా విఫలమైపోయిందని, అభ్యుదయ పథకాల అమలుకు కొత్తపన్నులు విధించడం కంటే ఈ మద్యనిషేధాన్ని రద్దుచేయడం వాంఛనీయమని కాంగ్రెస్, కాంగ్రెసేతర పక్షాలకు చెందిన అసెంబ్లీ సభ్యులు పలువురు సూచించారు. మద్యనిషేధ కార్యక్రమం ఎందుకు విఫలమైందో విచారించి, జయప్రదంగా అమలుజరపడానికి ఏయే చర్యలు తీసుకొనవలసి వుంటుందో పరిశీలించడానికి రాష్ట్రప్రభుత్వం ఒక కమిటీని నియమించాలని కొద్దిమంది సభ్యులు సూచించారు.

మద్యనిషేధ కార్యక్రమం సఫలం కాకపోయినా స్థిరపడిపోయింది. అమ్మకాల పన్ను అమ్మేవారిపైగాక, కొనుగోలుదారులపై పడినా అదీ స్థిరపడిపోయింది. మద్యనిషేధం రద్దయినా అమ్మకాలపన్ను రద్దయ్యే అవకాశం లేదు. కనీసం అవసర వస్తువులను, ఆహార ధాన్యాలను అయినా అమ్మకాల పన్ను శాసనాలనుండి మినహాయించాలని క్రిందటి అయిదారు సంవత్సరాలుగా ఆరోపణ జరుగుతున్నా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోలేదు. స్థూల కళోద్ధరణకని, ప్రజాసామాన్యరిలో గానకళపైన అభిమానం, అభిరుచి కిల్గించడానికని నాటక ప్రదర్శనలపై, గ్రామసభలపై వినోదపుపన్నును రద్దుచేయుటకు రాష్ట్రప్రభుత్వం సమ్మతించిందిగాని ప్రజాసామాన్యానికి అంతటికీ సంబంధించిన ఆహార, జీవితావసర వస్తువులపై అమ్మకాల పన్నును రద్దు చేయడం గురించి ఆలోచించేందుకైనా రాష్ట్రప్రభుత్వం సమ్మతింపలేదు. నూత్న రాజ్యాంగం అమలుకు వచ్చి నప్పట్నుంచీ అమ్మకాల పన్ను విధింపు పద్ధతులను పరిశీలించి, ఈ పన్నుపై కేంద్రప్రభుత్వమే అధ్యర్యం వహించాలని ఆందోళన ప్రారంభమైంది. రాష్ట్రప్రభుత్వాలు ఇందుకు సమ్మతించలేదు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రయత్నం ఏమైనా ప్రారంభిస్తే ఆ ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు తమకూడా రాష్ట్రప్రభుత్వాలు తీర్మానించుకున్నవి అయినా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ ప్రజాసభలో ఇందుకు సంబంధించి ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. జీవితావసరవస్తువులపై రాష్ట్రప్రభుత్వాలు పన్నులు విధించడానికి బిల్లులను ప్రతిపాదించే సందర్భంలో రాష్ట్రప్రభుత్వాలు రాష్ట్రపతి ఆమోదాన్ని పొందవలసివుంటుందని ఈ బిల్లు సూచిస్తున్నది. ఈ బిల్లుపై ప్రజాసభలో జరిగిన చర్చనుబట్టి సభ్యులెవ్వరికీ ప్రస్తుత బిల్లు స్వరూపం తృప్తికరంగా లేదని స్పష్టమౌతున్నది. మద్రాసు ప్రతినిధి శ్రీ పి. నటేశన్ స్పష్టంచేసినట్లు ఈ బిల్లువల్ల ఇప్పటికీ అమలులో వున్నా అమ్మకం పన్నులో మార్పు వచ్చే అవకాశం లేదు.

రాష్ట్రప్రభుత్వాలు గాని, కేంద్రప్రభుత్వంగాని ఈపన్ను నుంచి కొన్ని వస్తువులను మాత్రమే మినహాయించడంతో తృప్తిచెందక, ఈ అమ్మకాల పన్ను వసూళ్లు ఎలా జరుగుతున్నదీ, అమ్మేవారు చెల్లించవలసిన ఈ పన్నును కొనుగోలుదారులనుంచి వసూలు చేయడాన్ని నివారించేందుకు ప్రస్తుత శాసనాలను ఏవిధంగా సంస్కరించవలసిందీ విచారించడం అవసరం. ప్రజాసభ సెలెక్టు కమిటీకి ఈ పని సాధ్యమైందిగాదు. ఆర్థికమంత్రి ఈ సంవత్సరాంతంలోనే పన్నుల విచారణ, పరిశీలక సంఘం ఒకటి ఏర్పడుతుందనీ, ఆ సంఘం ఈ విషయాలన్నింట్నీ సమగ్రంగా విచారించగలదనీ ప్రకటించారు. ఈలోపున కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ పన్ను విషయంలో చేయకల్గిందేమీ లేదని ఆర్థికమంత్రి అయినా వాదించలేరు. వారు అలా అభిప్రాయపడివుంటే ఈ బిల్లునే ప్రతిపాదించివుండే వారుగాదు.

ఈ అమ్మకాలపన్ను ఒకే ఒక దశలో సక్రమంగా వసూలవుతున్నది. అది రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేటప్పుడు. కాని వర్తకులు, మిల్లువారు తిరిగి ఆధాన్యాన్ని విక్రయించేటప్పుడు ఆ పన్ను తాము చెల్లించినట్లే ధాన్యంధరను పెంచడం కూడా జరుగుతున్నది. ఇలాంటి లోపాలు ఎన్నో వున్నవి. ఈ లోపాలన్నింట్నీ సవరించి ఆదాయం వచ్చినవారినుంచే ఆదాయంపన్ను వసూలు చేసినట్లే విక్రయించేవారి నుండే విక్రయపన్నును వసూలుచేస్తే ప్రజా సామాన్యం పడుతున్న బాధలు చాలావరకు తగ్గిపోగలవు.

మద్యనిషేధ కార్యక్రమం విఫలం కాకపోయినా స్థిరపడిపోయింది. అమ్మకాల పన్ను అమ్మేవారిపైగాక, కొనుగోలుదారులపై పడినా అదీ స్థిరపడిపోయింది. మద్యనిషేధం రద్దయినా అమ్మకాలపన్ను రద్దయ్యే అవకాశం లేదు. కనీసం అవసర వస్తువులను, ఆహారధాన్యాలను అయినా అమ్మకాల పన్ను శాసనాలనుండి మినహాయించాలని క్రిందటి అయిదారు సంవత్సరాలుగా ఆరోపణ జరుగుతున్నా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోలేదు. స్థూల కళోద్ధరణకని, ప్రజాసామాన్యరిలో గానకళపైన అభిమానం, అభిరుచి కిల్గించడానికని నాటక ప్రదర్శనలపై, గ్రామసభలపై వినోదపుపన్నును రద్దుచేయుటకు రాష్ట్రప్రభుత్వం సమ్మతించిందిగాని ప్రజాసామాన్యానికి అంతటికీ సంబంధించిన ఆహార, జీవితావసర వస్తువులపై అమ్మకాల పన్నును రద్దు చేయడం గురించి ఆలోచించేందుకైనా రాష్ట్రప్రభుత్వం సమ్మతింపలేదు. నూత్న రాజ్యాంగం అమలుకు వచ్చి నప్పట్నుంచీ అమ్మకాల పన్ను విధింపు పద్ధతులను పరిశీలించి, ఈ పన్నుపై కేంద్రప్రభుత్వమే అధ్యర్యం వహించాలని ఆందోళన ప్రారంభమైంది. రాష్ట్రప్రభుత్వాలు ఇందుకు సమ్మతించలేదు. కేంద్ర ప్రభుత్వం సమ్మతించిందిగాని ప్రజాసామాన్యానికి అంతటికీ సంబంధించిన ఆహార, జీవితావసర వస్తువులపై అమ్మకాల పన్నును రద్దు చేయడం గురించి ఆలోచించేందుకైనా రాష్ట్రప్రభుత్వం సమ్మతింపలేదు. నూత్న రాజ్యాంగం అమలుకు వచ్చి నప్పట్నుంచీ అమ్మకాల పన్ను విధింపు పద్ధతులను పరిశీలించి, ఈ పన్నుపై కేంద్రప్రభుత్వమే అధ్యర్యం వహించాలని ఆందోళన ప్రారంభమైంది. రాష్ట్రప్రభుత్వాలు ఇందుకు సమ్మతించలేదు. కేంద్ర ప్రభుత్వం

ఉస్మానియా విశ్వ విద్యాలయం మార్పుకు ప్రాతికూల్యం

హైద్రాబాద్ అసెంబ్లీలో అనధికార తీర్మానాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, జూలై 8: ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకోడాన్ని నిరసిస్తూ మూడూ, ఆమోదిస్తూ- ఒకటీ-మొత్తం 4 అనధికార తీర్మానాలపై నేడు హైదరాబాదు శాసనసభలో చర్చ ప్రారంభమైంది.

విరసన తీర్మానాలలో ఒకదానిని జి. హనుమంతరావు, (పి. డి. ఎఫ్.) మరొకదానిని కె. వి. నారాయణరెడ్డి (స్వ) మూడో దానిని జి. రాజారాం (సో) ప్రతిపాదించారు. ఆ మూడు తీర్మానాన్ని గోపాలరావు ఎక్బోటే (కాం) ప్రతిపాదించారు.

హనుమంత రావుగారి తీర్మానం ఈ విధంగా వుంది: ఉస్మానియా విశ్వవిద్యాలయం విషయంలో ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా భారత ప్రభుత్వం చేసిన నిర్ణయం 'ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, హైదరాబాదు ప్రజల యోగక్షేమాలకు భంగంగా' వుంది. ఈ రాష్ట్రానికి ఇదొక్కటే విశ్వవిద్యాలయం. ఈ కోట్లు ఖర్చుచేసికట్టుకొన్న దీనిని రాష్ట్రీయులకు లేకుండా చేయరాదు. హిందీ ప్రచారం నిమిత్తం హైదరాబాదులో దీని బోధనా భాషగా చేయడం తప్పు. ఆభాష ఈరాష్ట్ర ప్రజలలో ఎవరికీ రాదు. కేంద్రప్రభుత్వనిర్ణయాన్ని అమలు జరపడం ప్రాంతీయ భావుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఇందువల్ల ప్రజలకు హిందీ అంటే విరోధభావం కలిగి జాతీయ ఐక్యతకు దోహదం కాని పరిస్థితులు ఏర్పడతాయి. ఉర్దూ, మిగతా 8 ప్రాంతీయ భాషలూ బోధనా భాషలుగా ఉండాలన్న సమస్యా పరిష్కారానికి విశ్వవిద్యాలయానికి తగినంతకి సబ్సిడీ ఇవ్వాలి. ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్రవిశ్వవిద్యాలయంగా మార్పు చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించాలి.

బాలాయణ రెడ్డిగారి తీర్మానం కూడా ఇదేవిధంగా వుంది. అందులో వారు, కేంద్ర ప్రభుత్వ ఆలోచనం,విశ్వవిద్యాలయంలో హిందీని కూడా బోధనాభాష చేసి తరగతులు నిర్వహించడం ద్వారానూ, కొన్ని హిందీ కాలేజీలు ఏర్పాటు చేయడం లేదా ఉన్నవాటిని కొన్నిటిని మార్చడం ద్వారానూ కొరవేరుతుందని సూచించారు.

కాళాకాంగారు తమ తీర్మానంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హిందీబోధన' నిర్బంధంచేస్తే చాలు, దక్షిణాదిని హిందీ ప్రచారం జరుగుతుందన్నారు.

ఎక్బోటే తీర్మానం కేంద్ర నిర్ణయానికి ఆమోదం తెలుపుతూ, బోధనాభాష మార్పువల్ల విశ్వవిద్యాలయం బోధనా ప్రమాణం పెడకుండా జాగ్రత్తపడాలన్నారు. పుస్తకాలు లేనందువల్ల ప్రస్తుతం హిందీలో బోధించుటకు వీలులేని విషయాలను ఇంగ్లీషులోనే బోధించాలి. రాష్ట్రంలోని ప్రాంతీయభాషలు మూడింటికీ పూర్తి ప్రోత్సాహం ఇవ్వాలి. హైదరాబాదులో ప్రాంతీయ, లేక ఇతర భాషలలో బోధచేసే కాలేజీలు విశ్వవిద్యాలయానికి అనుబంధం మరలానికి ఇబ్బంది ఉండకూడదు. ఈ విషయాలు పరిశీలించి సలహా లిచ్చేందుకు నిపుణుల కమిటీ ఒకదానిని రాష్ట్రప్రభుత్వంలో సంప్రతించి నియమించాలి. విశ్వవిద్యాలయ పరిపాలన నిర్వహణ సంస్థలలో రాష్ట్రప్రజల కు తొక్కువ ప్రాతినిధ్య మివ్వాలి అని సూచించారు.

హనుమంతరావుగారు తమ తీర్మానాని ప్రతిపాదిస్తూ కేంద్రప్రభుత్వ నిర్ణయానికి హైదరాబాదు ప్రజాభిప్రాయం తీవ్రప్రతికూలంగా ఉన్నదన్నారు. విద్యాబోధ మాతృభాషలో జరగడం అవసరం. భారతవాయకులు, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ సహా, అనేకులు ఈ విషయం ఉద్ఘాటించారు. ఈ విషయంలో రాష్ట్రకాంగ్రెసువారు లు కూడా చాలా మంది యీ నిర్ణయానికి వ్యతిరేకంగా వున్నారు. జాతీయ భాష అయిన హిందీఅంటే మేము ప్రతికూలురం కాదు. మే మనేదల్లా, మాతృభాషకు ప్రాధాన్యమివ్వాలనీ, హిందీని నిర్బంధభాషగా బోధించవచ్చునని అంతే. ఇంగ్లీషు అల్లాగే నేర్చుకొన్నాము. హిందీని బలవంతంగా మీద పెత్తిన దద్దడానికి మాత్రం మేము గట్టిగా గర్హిస్తాము అన్నారు.

తర్వాత విశ్వవిద్యాలయ నిర్వహణను విమర్శిస్తూ, ప్రస్తుత స్థితిగతులు పరికిస్తే ఇది స్వతంత్ర, వ్యవస్థా, రాష్ట్ర ప్రభుత్వాధీన సంస్థా అని పిస్తున్నదన్నారు. విశ్వవిద్యాలయానికి సంబంధించిన వివిధసంఘాలు ప్రజల నిజాభిప్రాయాన్ని ఏమాత్రం ప్రతిఫలించడం లేదన్నారు. నిర్వహణ యాజమాన్యం 'నలుగురు వ్యక్తుల' చేతులలో వున్నట్లున్నదన్నారు.

హనుమంతరావుగారి ప్రసంగం పూర్తికాకముందే సమావేశం రేపటికి వాయిదాపడింది.

హైదరాబాదులో అమ్మకంపన్ను పద్ధతి

అసమ్మతిసూచకంగా వర్తకుల హర్తాళ్

హైదరాబాదు, జూలై 6: హైదరాబాద్ ప్రభుత్వం అనేక సార్లు అమ్మకం పన్ను విధిస్తున్నందుకు అసమ్మతి తెలపడానికిగాను జూలై 19 నే అనగా ఆర్థిక కమిటీను హైదరాబాద్‌కు రానున్న రోజున పనిమానేయ హైదరాబాదు, నికింద్రాబాదు వర్తక సంఘాలవారు నిర్ణయించారు. హైదరాబాదు డక్కన్ వాణిజ్య సంఘం సమావేశపరచిన ఈసభకు డి. డి. ఇటాలియాగారు అధ్యక్షతవహించారు. ఆందోళన చేయడానికి సభవారు వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని ఏర్పరిచారు.

మిగతా పన్నులు 100కి 4 వంతులు తగ్గించడను వల్లను, అనేక పార్లు అమ్మకపుపన్నును విధించడంవల్లనుపరుకులపై 100కి 8వంతులు పన్ను విధించబడినదవుతుందని వినియోగదార్లు నష్టపడతారని, ఉత్పత్తిదార్లు సరాసరి ఏజన్సీలతో సంబంధం ఏర్పరుచుకొనడం జరుగుతుందని యిందువల్ల మధ్యవర్తకం వారైన వర్తకుల వ్యాపారరంగంనుండి తొలగిపోతారని సభవారు చేసిన తీర్మానం తెలుపుతున్నది. ప్రభుత్వం వారు బిల్లును వెంటనే ఉపసంహరించుకొని పరిస్థితులను పరిశీలించడానికి ఒక ఆడ్‌హాక్ కమిటీని ఏర్పరచాలి. ఈ కమిటీలో వర్తకుల ప్రతినిధులు కూడా వుండాలి. హైదరాబాదు ఆర్థిక వ్యవస్థను భారతదేశ వ్యవస్థలో లీనంచేయడంవల్ల కొన్ని రంగాల్లో పన్నులవిస్తారభాగం భారత ప్రభుత్వానికి సంక్రమిస్తున్నది. కనుక హైదరాబాదులో అభివృద్ధి పథకాలను కొనసాగించడానికి ద్రవ్యసహాయం చేయాల్సిందిగా భారతప్రభుత్వాన్ని కోరాలి అని సభవారు తీర్మానించారు.

పౌరహక్కులకై లంక భారతీయుల అభ్యర్థన

పరిష్కారం ఎంతకాలం పడుతుందో తెలియదని సేనానాయకే ప్రకటన

కొలంబో, జూలై 8. సింహళ పౌరసత్వానికి సింహళంలో వున్న భారతీయులు, పాకిస్తానీలు పెట్టుకొన్న దరఖాస్తులను పరిష్కరించడానికి యింత కాలం పట్టుతుంతో అంచనా వేయడం సాధ్యంకాదని ప్రధాని డి.ఎస్ సేనానాయకే నేడు ప్రజాప్రతినిధుల సభలో ప్రకటించారు.

"దరఖాస్తులను త్వరగా పరిష్కరించడానికి కొన్ని సూచనలు విచారణలో వున్నవి. ఇంతవరకు పౌరసత్వానికి 2,37,000 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2,690 అంగీకరించబడినవి 2,687 నిరాకరించ బడినవి. తక్కిన వాటిలో కొన్ని విషయమై కొంతవరకు పరిశీలన జరిగింది. మరి కొన్నిటి విషయమై అసలు పరిశీలనే ప్రారంభం కాలేదు" అని ప్రశ్నలకు సమాధాన మిస్తూ ప్రధాని తెలిపారు.

సింహళ యూరపియన్ల జాత్యహంకారానికి అధిక్షేపణ

కొలంబో, జూలై 8: స్థానిక యూరపియన్ ఈత సమాజము చూపుతున్న జాతి వివక్షతనుగ ఒక ప్రముఖ సిలోనీస్ సమాజము అధిక్షేపించింది. ఇటీవల ఈ ఐరోపియన్ సమాజ స్నానమందిరంలో యిద్దరు సింహళ అతిథులకు పానీయాలను అందజేశారట. సింగపూరునుండి వచ్చిన ఆర్. ఎ. ఎఫ్. జట్టులో నీటిపాలోమాచ ఆడిన తరువాత ఈ ఐరోపియన్ సమాజము ఆటాడిన ఐరోపియనుల సందర్శిని ఆహ్వానించి పానీయాలు యిచ్చారు. సింహళ జట్టుకు ఇద్దరు అతిథులకు స్నానపు కొట్టులలో పానీయాలు యిచ్చారు. ఈ వివక్షతనుగ జేసియ సమాజము అక్షేపణ తెలిపింది. ఈ ఐరోపియన్ సమాజ జలాశయంలో జరిగే క్రీడా పోటీలలో తాము పాల్గొనవని తెలిపింది. అతిథులను సత్కరించడానికి ఒక రాత్రి ప్రత్యేకించి, ఆ సమయమున సింహళ ఆటగాండ్రకు యిదివరకు లేని హక్కులు యివ్వ ఈ వివక్షత చూపిన ఐరోపియన్ సమాజము తరువాత నిర్ణయించిందట.

వ్యవసాయ ఫ్యాక్టరీ కార్మికుల కనీసవేతనాల సమస్య

హైద్రాబాదు అసెంబ్లీలో అనధికార తీర్మాన ఓటమి: కార్మికమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, 8: ఫాక్టరీలలోనూ, పొలాలలోనూ జీతాలకు పనిచేసేవారందరికీ ప్రాతివదిక జీతాలు నిర్ణయించే శాసనం త్వరలో చేయాలన్న అనధికార తీర్మానాన్ని హైదరాబాదు శాసనసభ నేడు తిరస్కరించింది. ఈ తీర్మానాన్ని పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు వి. జి. దేశపాండే ప్రతిపాదించారు.

కార్మికమంత్రి వల్లూరి బసవరాజు గారు తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ ఇల్లా ప్రసంగించారు: కార్మికులకు సంబంధించి ఇప్పటికే దేశంలో ఎన్నో శాసనాలు వున్నాయి. వాటిని పూర్తిగా అమలుజరిపేందుకు సాధనసూత్రాలే ఇప్పుడు అవసరం. ప్రస్తుతం పార్లమెంటులో చర్చింపబడుతున్న సక్రమజీతాల కార్మికసంబంధాల బిల్లులు పాటకజనానికి ఇంకాలోప్పడతాయి. జీతాల నిర్ణయంకాదు కావలసింది. జీతాలు నిర్ణయించి అమలుజరిపే సాధనం. ఇండియాలో తప్ప ఇంకెక్కడా ప్రాతిపదికజీతం, కరువుభత్యం విడివిడిగాలేవు. పైగా జీవనప్రమాణం పెరుగుతూంటే ప్రాతిపదికజీతమే హెచ్చుతోంది ఇక్కడ. రీణీ కమిటీ హైదరాబాదులో ప్రాతిపదికజీతం రూ. 26/-లు వుండాలనీ, అంతమొత్తం కరువుభత్యం ఇవ్వాలనీ సూచించారు. ప్రభుత్వం ఇతరులకు ఆదర్శంగా వుండేందుకు ఈ సిఫార్సును ఫాక్టరీ పనివారికేకాక అక్షీత కార్మికులందరికీ వర్తింపచేస్తూ అమలుజరిపింది. కొన్ని వ్యక్తి అధీనసంస్థలుకూడా ఆ ప్రకారం చేశాయి. పారిశ్రామిక న్యాయ విచారణ సంఘాలు కార్మికుల కొక 'వరం' అవవచ్చు.

కార్మికులకు ప్రాతిపదిక జీతాలు ఇవ్వలేని పరిశ్రమలు ఉండడానికి అవకాశాలు. హైదరాబాదులో పరిశ్రమలు యుద్ధకాలంలోనే పెరిగాయి. వాటిని ప్రారంభించినవారు పెట్టుబడి దారులే కాని, వారికి పరిశ్రమల నిర్వహణానుభవం అట్టేలేదు. ప్రతిపరిశ్రమనీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం సాధ్యంకాదు. నా అనుభవాన్ని బట్టి చెప్పాలంటే, ప్రభుత్వ అధీన సంస్థలలోనే ఎక్కువ చిక్కులు కలుగుతున్నాయి. గత నాలుగేండ్లలో ఈ రాష్ట్రంలో ప్రభుత్వం పారిశ్రామికశాంతి కాపాడగలిగిందనీ, ఉత్పత్తి హెచ్చిందనీ ధైర్యంగా చెప్పగలను. కార్మికుల స్థితిగతులు బాగుపరచాలని ప్రభుత్వం ఇతరులకంటే ఎక్కువ ఆదుర్దాతోటే వుంది. ఉద్యోగుల ఇన్సూరెన్సు స్కీమును ఈ రాష్ట్రంలో రెండు ఏండ్లలో అమలుచేస్తాము. ఈ సందర్భంలో కొన్ని చిక్కులను అధిగమించవలసివుంది. వీలైనంతత్వరలో ఈ స్కీమును అమలుజరపాలని ప్రభుత్వం ఉద్దేశ్యం.

నిరుద్యోగం దేశానికంతటికీ సమస్య. సభవారు ఆ దృష్ట్యా దానిని పరిశీలించి, తన్నివారణకు ఆదరణ పాత్రమైన సూచనలు చేయవచ్చు. సహకార వ్యవస్థలు వృద్ధిచేయాలి. పాటకజనానికి ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం కాపాడడం నేర్పాలి.

హైదరాబాదు ఇండియాలో అంతర్భాగం. కనుక కార్మిక శాసనాల విషయంలో యూనియన్ శాసనాలు ఉంకోకుండా స్వంత నడక నడవజాలదు. కనుక ఈ తీర్మానం వల్ల ప్రయోజనం శూన్యం.

దేశపాండే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇల్లా అన్నారు: కేంద్రాధీన విషయాలలోకూడా విభిన్నత లేదంటే వరకూ రాష్ట్రాలు శాసనాలు చేయవచ్చు. కార్మికుల స్థితిగతులను బాగుపరచే ఎటి చర్యలైనా హర్షణీయాలే. రీణీ కమిటీ సిఫార్సుచేసిన ప్రాతిపదిక జీతాన్ని ప్రతి ఫాక్టరీ అవరణలో పెట్టేటట్లు నిర్బంధించాలి. కరువు భత్యం ఇంకా తక్కువగానేవుంది. పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం వుండాలి.

బల్లెంపోట్లవల్ల హైదరాబాదు పోలీసు మరణం

హైదరాబాదు, జూలై 6: మిడ్ అలమ్ చెరువువద్ద ఒక దొంగలగుంపును ఎదుర్కొన్న హైదరాబాదు పోలీసు కానిస్టేబిల్లు బాలాసింగు బల్లెపుపోట్ల గాయాలవల్ల మరణించాడు. రాత్రి 11 గంటలకు పరిసరగ్రామానికి సైకిల్ మీద వస్తున్న మరొకానొక కానిస్టేబిలు త్రి రంగయ్య కొంతమంది దుండగీండ్రను దొరుకొన్నాడు. వారు బల్లాలతో పొడుస్తామని రంగయ్యను బెదరించారు. అతడు యోగాగో తప్పించుకొనివల్ల ఈ సంగతి పోలీసులకు తెలియజేశాడు. వెంటనే పోలీసు బలగంవచ్చి దుండగీండ్రకోసం వెదకడం ప్రారంభించింది. ఈ పోలీసు బృందంలో బాలాజీసింగ్ కూడా వున్నాడు ఒక రాతిబండనుక దొరవో నక్కి వుండడం కనిపెట్టి బాలాజీసింగు అక్కడికి వెళ్లాడు. ఆతనిపై బల్లెపుపోటు పడ్డది. గాయాలవల్ల బాలాజీసింగ్ మరణించాడు. పోలీసులకు ఉచితమైన అన్ని గౌరవాలతోను బాలాజీసింగు అంత్యక్రియలు జరిగినవి. నగరపోలీసు కమిషనరుతోపాటు ఉన్నతాధికారులు బాలాజీసింగు అంత్యక్రియలకు హాజరైనారు.

అవసరసామగ్రిపై అమ్మకంపన్ను పద్ధతి

సెలెక్టు కమిటీకి బిల్లుప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 8: ప్రజలమీద ఇప్పుడు విధించబడుతూవున్న పన్నులలో ఏవి సబబైనవి? ఏవి సబబుకానివి? కాని వాటిని ఏవిధంగా మార్పు చేయాలి? ఇత్యాది విషయాలను గూర్చి విచారణజరిపే నిమిత్తం భారత ప్రభుత్వం యీ ఆర్థికసంవత్సరంలోగా ఒక కమిటీని నియమించ దలచినట్లు ఆర్థికశాఖామంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ గారు పార్లమెంటులో ఈవేళ వెల్లడిచేశారు. జీవితావసర వస్తువుల బిల్లును సెలెక్టుకమిటీకి నివేదించాలన్న తన ప్రతిపాదనమీద జరిగినచర్చకు సమాధానమిస్తూ ఆయన ఈ ప్రకటన చేశారు. ఆర్థికశాఖామంత్రి ప్రత్యుత్తరం విన్నతర్వాత సభవారు బిల్లును సెలెక్టుకమిటీకి పంపడానికి అంగీకరించారు.

ఈ బిల్లునుగురించి పార్లమెంటుకు జూలై 18-వ తేదీ లోపల నివేదికసమర్పించ వలసిందిగా సెలెక్టుకమిటీకి ఆదేశించడమైనది.

ఇక యీ బిల్లుయొక్క ముఖ్యోద్దేశ్యం ఏమిటంటే, ప్రజలకు అత్యవసరంగా కావలసిన కొన్ని ముఖ్యమైన వస్తువులను "జీవితావసరవస్తువులుగా" ప్రకటించి అవి ప్రజలకు సులభంగా చౌకగా దొరికేటట్టు చేయటం రాజ్యాంగంలోని 286 (3) వ సూత్రంలో ప్రభుత్వానికి ఇట్టిశాసనాలు చేయడానికి అధికారం ఇవ్వబడివుంది. ఇక కేవలమాదగాని కొత్తగా అమ్మకపుపన్నులు వెయ్యాలను కున్నట్లయితే, రాష్ట్రప్రభుత్వాలు అందుకు సంబంధించిన శాసనాలను విధిగా అధ్యయనం ఆమోదార్హం నివేదించవలసి వుంటుందని బిల్లులో పేర్కొనబడింది.

జీవితావసర వస్తువులకై అమ్మకపు పన్నులను విధించటంలో ఏరాష్ట్రానికారాష్ట్రం తన ఇష్టంవచ్చిన పద్ధతి అవలంబించకుండా అన్నీ ఒక సమానమైన పద్ధతి అవలంబించేటట్లు చేయాలన్నదే దీని ముఖ్యోద్దేశ్యంఅనీ, ఇట్టి వస్తువులమీద అమ్మకపుపన్నులు అసలే వెయ్యకూడదని కేంద్రప్రభుత్వం అంటుందేమోనని కొన్ని రాష్ట్రాలు పడుతున్న భయాలు నిరాధారమైనవనీ ఆర్థికశాఖామంత్రి స్పష్టం చేశారు.

జీవితావసర వస్తువులలో కొన్ని వస్తువు లేవైనా అమ్మకపుపన్నునుండి మినహాయించబడితే మినహాయించబడవచ్చు.

తక్కినవాటిమీద రాష్ట్రప్రభుత్వాలు ఎంతమేరకు అమ్మకపుపన్ను విధించదగునో సూచిస్తూ కేంద్రం కొన్ని గరిష్ఠ ప్రమాణాలను నిర్ణయిస్తుంది.

ప్రజాపాలనవ్యాప్తికి కాలపరిధి ఆహారపదార్థాలు చేపలు మాంసం మొదలైనవాటిని జీవితావసర వస్తువులలో ఎందుకు చేర్చలేదన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆ విషయం రాష్ట్రప్రభుత్వాలు ఇలాంటి వస్తువులను అమ్మకపు పన్నునుంచి మినహాయించే పున్నాయనీ తాజాబిక్రీలలో విద్యుచ్ఛక్తిని (గృహాలలో విని యోగించే) ఇదే కారణం అనీ ఆయన తెలియజేశారు.

వివిధరాష్ట్రాల ఆర్థికమంత్రులను సమావేశపరచి, ఆయా రాష్ట్రాలలో అమ్మకపు పన్నులలో వున్న తారతమ్యాలను తొలగించి వాటిని సమీకరించడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం నియమించ దలచిన పన్నుల విచారణ సంఘం అమ్మకపు పన్నును విధించటంలో వున్న అక్రమాలనుకూడా పరిశీలించగలదని ఆయన అన్నారు. మంచి చెడ్డల కూటమి అలా వుంచి ఈ అమ్మకపు పన్నులవల్ల దేశానికి మొత్తం 450 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. దేశాభివృద్ధికి మనం పంచవర్ష ప్రణాళికలు అవలంబించేటప్పుడు ప్రతి పన్నూ తగ్గించుకొంటున్న ఈ సమయంలో ఇలువంటి ఆదాయాధారాన్ని వదలుకోవడం ఎంతో మాత్రం సాధ్యం కాదు."

ఆనంతరం న్యాయశాఖామంత్రి ప్రవేశపెట్టిన కోడ్ ఆఫ్ సివిల్ ప్రొసీజర్ (అమెండ్మెంటు) బిల్లుమీద చర్చ ప్రారంభమైంది. ఈబిల్లు ప్రకారం, కోర్టులు జారీచేసే ఉత్తర్వులను అమలు జరపటంలో ఇండియా, బ్రిటన్, అధినివేశ రాజ్యాలు పరస్పరం సహాయం చేసుకోవచ్చును. భారత ప్రభుత్వం ఇందు నిమిత్తం బ్రిటన్‌తోను అధినివేశ రాజ్యాలలోను తాను కోరిన రాజ్యాలతోను ఒడంబడికలు కుదుర్చుకోవచ్చు.

ఈ బిల్లులో బ్రిటన్‌ను ప్రత్యేకంగా పేర్కొనిదానికి విశిష్టమైన స్థానం కల్పించినందుకు కమ్యూనిస్టు సభ్యులు ఆక్షేపణ తెలియజేశారు. ఈ బిల్లును గురించిన చర్చను వచ్చే సమావేశానికి వాయిదా వెయ్యాలని ఒక సభ్యుడు సూచించగా విశ్వాస్ గారు (న్యాయశాఖామంత్రి) అందుకు అంగీకరించారు.

కిమ్మట, కోర్టులో జారీచేసే మైంటెనెన్సు ఆర్డర్లను అమలు జరిపే విషయంలో ఇండియా విదేశాలూ పరస్పరంసహాయం చేసుకోడానికి వీలు

'ఎర్రదీపం'

—(o)—

యు. పి. అసెంబ్లీలో సరికొత్త పద్ధతి

లక్నో, జూలై 8. ఉపన్యాసం చేస్తూన్న సభ్యుడు రెండు నిమిషాల్లో ఉపన్యాసం పూర్తి చేయాలని ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు బిల్లుమీద వున్న ఎర్రదీపం నేడు హెచ్చరిక చేసింది. "రెండునిమిషాల్లో మీరు ఉపన్యాసంపూర్తి చేయాలి అని నోటిమాటలతో చెప్పి ఉపన్యాసానికి అడ్డు తగలకుండా దీపం ద్వారా హెచ్చరిక చేసి క్రొత్తపద్ధతిని అవలంబిస్తున్నారు. దీ

కంచాలమ్మ చెర్వు మరమ్మత్తుపని ఆగలేదు

(1-వ పేజీ తరువాయి)

ప్రశ్నకు బదులుగా చెప్పారు.

శ్రీ కోటయ్యగారు.-కంట్రోలు తొలగించినందువల్ల మిల్లులు యిదివరకు చేసేత సహకార సంస్థలకు యిస్తూఉండిన 86% నూలు యిపుడు సప్లయి చేయలేకున్నవనియు, అందువల్ల సహకార సంఘాల సప్లయి తగ్గి మూలలేక వారు కష్టపడుతున్నారు కదా!

ప:-ఏ సహకారసంఘానికి కావలసినంత నూలు లేకపోలేదు. వాడకందార్లకు మిల్లులు పరాపరి కొంతినూలు యివ్వగల ఏర్పాటు అయితే సహకార సంఘాల సప్లయి 86% కంటే కొంత తగ్గవచ్చు-అయినప్పటికీ మార్కెటులో కావలసినంత నూలు దొరుకుచుండుటచేత చేసేతవారు యిబ్బంది పడరు.

చేసేత పరిశ్రమకు సంబంధించిన వేరొక ప్రశ్నకు బదులుగా చేసేత పారిశ్రామికులకు గవర్నరు ప్రసంగంలో వివరింపబడిన ప్రభుత్వ సహాయ్యముయొక్క స్కీము తక్కువ నెంబరునూలు నేయగలవారికిమాత్రమే గాకుండా, 60, 80, 100 నెంబర్లు నేసేవారికి పయిత్తం వర్తిస్తుందని మంత్రిగారు చెప్పారు.

పనిలేని చేసేత కార్మికులకు సహాయ్యం

చేసేత వస్త్రాల వ్యాపారం మందగించిన కారణంగా రాష్ట్రంలో పనులు లేకపోయి చేసేత పారిశ్రామికులకు సహాయ్యపడటానికి ప్రభుత్వంవారు యిటీవల ఒక స్కీమును మంజూరు చేశారు. యీ స్కీము సహకార సంఘాలద్వారా అన్ని జిల్లాలలో నిర్వహింపబడుతుంది.

చేసేతవారికి జీవనభృతియిస్తూ పని కల్పించడం ఈ స్కీము ఉద్దేశ్యం. మార్కెటింగ్ బాధ్యత వారికి ఉండదు. చేసేత పరిశ్రమను సుస్థిరపరుచుటకు వ్యాపారం విస్తరింపచేయుటకు యితర మార్గాలను కూడా ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. అని పరిశ్రమల మంత్రి డా॥ యం. కృష్ణరావుగారు శ్రీ కే. పి. గోపాలన్‌గారి ప్రశ్నకు జవాబు చెప్పారు.

శ్రీ గోపాలన్‌గారు: నులబారులో చేసేత సహకార సంఘాలలేవు గనుక అచ్చటి చేసేత పారిశ్రామికులకు ప్రభుత్వం ఏ మార్గంలో సహాయ్యపడగలదు?

ప: ఈ స్కీము సహకారసంఘాల ద్వారానే నిర్వహింపవుద్దేశింపబడినది. నులబారు జిల్లాలోని ప్రత్యేక పరిస్థితుల గూర్చి ప్రత్యేకంగా ఆలోచించవలసి యుండును.

ఈ స్కీము ప్రస్తుతం 15 జిల్లాలలో అమలుపరుచుచున్నదని మంత్రిగారు ఒక ఉపప్రశ్నకు సమాధానం చెప్పారు.

ప్ర: చేసేతపరిశ్రమను ప్రోత్సహించటానికి ఆ బట్టలను విదేశాలకు ఎగుమతిచేసి అక్కడ వ్యాపార అవకాశాలను తెలుసుకొనేదా?

ప: సహకార సంస్థలేగాక సామాన్య వ్యాపారస్థులు కూడా చేసేతవస్త్రాలను విదేశాలకు పంపి వ్యాపారం వృద్ధిచేసుకొనే అవకాశాలను ప్రభుత్వం ప్రోత్సహించగలదు.

శ్రీ పి. వి. కే. రావుగారు: చేసేత పారిశ్రామికుల స్థితి కడు దుర్భరమైయుండిన కారణంగా" ఉప్పాడలో కొన్ని ఆత్మహత్యలు కూడా జరిగిన సంగతి ప్రభుత్వానికి తెలియునా?

ప: ఆ విషయం విచారకరమే అయినప్పటికీ యీ ప్రశ్నతో సంబంధంలేదు.

చేసేత సహకారసంస్థలు లేని స్థలాలలో కొత్తసంస్థలు స్థాపించుటకు చిత్తశుద్ధితో కలపిందని రిజిస్ట్రారు కోరబడినట్లు ఒకప్రశ్నకు బదులుగా మంత్రిగారు సెలవిచ్చారు.

ప్రభుత్వశాఖల అవసరాలకు కావలసిన బట్టలను వీలైనంతవరకు చేసేతవస్త్రాలను కొనమని అన్నిశాఖలకు ప్రభుత్వం ఆదేశించి యున్నదని కూడా మంత్రిగారు యీ సందర్భంలో తెలిపారు.

జెయిళ్లలో సంస్కరణలు

జెయిళ్లపరిపాలనా విషయాలలో సంస్కరణలు చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని న్యాయశాఖమంత్రి శ్రీ కే. పి. కృష్ణప్పన్ వారుగారు శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

సహకార సంఘాలలో ప్రభుత్వోద్యోగుల సంఖ్య

రాష్ట్రంలోగల సహకార సంస్థలకు ప్రభుత్వ సహకార శాఖనుండి యివ్వబడ్డ ఉద్యోగుల సంఖ్య 31-8-52 తేదీనాటికి యీ రీతిగా ఉన్నది.

(1) డిప్యుటీ రిజిస్ట్రారులు	20
(2) సహకారసబ్ రిజిస్ట్రారులు	114
(3) సీనియర్ ఇన్‌స్పెక్టర్లు	307
(4) జూనియర్ ఇన్‌స్పెక్టర్లు	34
(5) అకౌంటెంట్లు గుమాస్తాలు వగైరా	46
మొత్తం	521.

ఆడిటర్లుగా పంపబడిన ఉద్యోగులు (1) సహకార సబ్ రిజిస్ట్రారులు 25. (2) సీనియర్ ఇన్‌స్పెక్టర్లు 317, (3) జూనియర్ ఇన్‌స్పెక్టర్లు 28 మొత్తం 370.

పై వివరాలను సహకార మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు శ్రీ కే. కృష్ణరావుగారి ప్రశ్నకు సమాధానం తెలిపారు.

శ్రీ సీ. వి. కే. రావుగారు: ఈ ఉద్యోగులను సహకార సంఘాలు తీసుకోవాలని నిర్బంధం కలదా?

బడ్జెట్‌పై అసెంబ్లీచర్చ

(1-వ పేజీ తరువాయి)

కొత్తని రాకూడదు. గ్రామోద్ధరణకు హెచ్చుద్రవ్యాన్ని విధంగానన్నా కేటాయించాలి. వ్యవసాయదారులకు సెలకు రూ. 35 కనీసం చేరేటం ఉండాలి." తన సౌకర్యాలుచేస్తే భూమిపిస్తుపై పర్చార్జీ ఇవ్వడానికి ప్రజలు వెనుదియ్యరు. ప్రయాణీకులపై గాక బస్సు యజమానులపై పన్ను వేస్తే ఫర్వాలేదు. మద్యనిషేధంవల్ల కలకలాలేవీ ఇల్లాళ్ళతో ఇళ్లుళ్ళిల్లుతున్నవి. స్త్రీలకు జరిగిన మేళ్లను మద్యనిషేధాన్ని రద్దుచేయడంవల్ల రద్దుచెయ్యదలిచారా? రద్దుచేసి మళ్ళీ ఎన్నికలకు నిలచి స్త్రీల ఓట్లు ఎల్లా అడగదలిచారు. (నవ్వు) కనుక మద్యనిషేధం రద్దు చెయ్యాలనే సభ్యులు అప్రమత్తులై ఉండాలని హెచ్చరిస్తున్నాను. త్రాగిన భర్త చేతన్నియంచుకోవలెనని ఏ స్త్రీ కోరదు స్త్రీలకు ఈ ఎన్నికల్లో తగు న్యాయం జరగనందువల్ల స్త్రీల ప్రతినిధులు తక్కువమంది వచ్చారు. వారు తెగినంతమంది వస్తే వారి హక్కులసంగతి వారు జాగ్రత్తపడగలిగే వారు. ఇకముందు ఎక్కువమంది స్త్రీలను శాసనసభకు పంపిస్తే వారి సంగతి వారు జాగ్రత్తపడగలరు. పురుషులు పశువులా కూడా స్త్రీలు శ్రద్ధవహించగలరు.

ఎం. చెంచయ్య [ముస్లిం లీగు-మల్లపురం] మళియాళంలో మాట్లాడుతూ మలబారుజిల్లాను సౌభాగ్యవంతం చెయ్యాలన్నారు.-

శ్రీ పి. గంగయ్యనాయుడు [కృషికర్-మారుగోలు] మా జిల్లాలో చాలా ప్రాంతాలు జమీందారీ ప్రాంతాలుగా వున్నవి. నీటి పారుదల సౌకర్యాలు ఇంతవరకు నిర్లక్ష్యముచేయబడినవి. దర్శిలాంటి ఈవాములు పాగుచేసే వారికి హక్కువున్నా ఈ వాంధారులకే ప్రభుత్వం పట్టాలు ఇప్పించడం సబబుగాదు. ఇంతవరకు నిరాదరణ చేసిన నీటిపారుదల ప్రాజెక్టుల యెడ శ్రద్ధవహించాలి. అరంజేల్ డాము, మున్నగు ముఖ్యమైన నీడికట్టలనుగూడా కట్టాలి. మద్యనిషేధాన్ని రద్దుచేయాలి. జీవనప్రమాణాన్ని పెంచాలి. కొత్తపన్నులు అన్యాయమూ, అసహ్యమూ, అహేతుకమూ, సంఘాభివృద్ధి నిరోధకమూ అయినందున ప్రజలు వాటిని ఉపసంహరించుకోవలెనని కోరుతున్నారు."

శ్రీ కె. ఎస్. లక్ష్మీపతి నాయకర్ [స్వతంత్ర-ఒడ్డానపత్రం] తమిళంలో మాట్లాడుతూ మధురజిల్లా రైతుల శ్రేయస్సు అధిక సౌకర్యం చెయ్యాలన్నారు.

శ్రీ లంకలాపు లక్ష్మణదాసు [కాంగ్రెసు-పాతపట్నం] రైతులకు, కూలీలకు, హరిజనులకు, వెనుకపడిన జాతులకు ఈ బడ్జెటులో ఆర్థికమంత్రి ఒక ఆశేమ కల్పించారు. మన ఆదాయాన్ని బట్టి బడ్జెటును నిర్ణయించుకుంటాము. అందుకే వారు లోటు బడ్జెటును చూపించారు. దాన్ని పూడ్చటానికి కొత్తపన్నులు తలపెట్టారు. అయితే పన్నుభారంతో కృంగిపోతున్న వ్యవసాయదారు మీద ఇంకా అధికంగా పన్ను వెయ్యడం శుభసూచకం గాదు. అమ్మకాలపన్నును తిన్నగా వసూలు చేసి, కమీషను ఏజెంట్లపై గూడా పన్ను వెయ్యాలి. వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్రతనయ నదులపై కట్టలుకట్టాలి. చెర్వుల మరమ్మతుచేయించాలి. పబ్లిక్ వర్క్సు శాఖ మా జిల్లాకు ప్రజాద్రవ్యాన్ని వృధా చేసే శాఖగా పరిణమించింది. వంశధారకు రూ 8 లక్షలు ఖర్చుచేస్తే 8 లక్షల ఎకరాలు పాగుచేస్తే 2½% పైగా గిట్టుబాటు అవుతుంది. వెనుకపడిన ప్రాంతాలెడ ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధచూపాలి. వంశధారప్రాజెక్టు పరిశోధన అపుచేసినటుల ఇప్పుడే తంతి వచ్చింది. గిరిగారి అధ్వర్యాన వెనుకటేము ప్రభుత్వ మంత్రులవద్దకు రాయబారం పెట్టి మా జిల్లా అవసరాలను గట్టిగా చెప్పాము. ఇప్పుడు ఈ పరిశోధనను అపు చేయడం అన్యాయమని మనవి చేస్తున్నాను.

ఈ బాందారీ రైతులకు జరిగే అన్యాయాలు గూడా అరికట్టాలి.

శ్రీ ఆర్. సిద్దన్న గౌడ [స్వతంత్ర-ముడకశిర] ఆంధ్ర రాష్ట్రం త్వరలో వస్తోందంటున్నారు. ఆ సందర్భంలో మా తాలూకాను మైసూరులో రాయబారాలు జరిపో, ఇంకే విధంగానో కర్ణాటక రాష్ట్రంలో చేర్చాలి. సందన వసంగా ఉండిన మా తాలూకా కుప్పమైన ఎడారిగా మారిపోయింది. మా తాలూకా నీటి వనరులను మైసూరు వారు అరికట్టినందున మా నీటివనరులు ఇంకిపోయినవి. ఈ విషయమై శ్రద్ధచూపించాలి.

రాజా వి. వి. కృష్ణంరాజు [కాంగ్రెసు-తుని] తెనుగులో మాట్లాడుతూ ఇల్లా చెప్పారు. బడ్జెటును నేను ఆమోదిస్తున్నాను. తూర్పు గోదావరిలో తుని తాలూకా మెట్ట తాలూకా అయివుంది. పరేరు, పంపా మొదలగు వదులు వున్నాయి. ఈ వదుల నీటిలో నూటికి రవంతులు కూడ వినియోగం కావటం, లేదు. తక్కువ ఖర్చుతో రైతులకు లాభించే పనులను ప్రభుత్వంనిర్వహించటంలేదు మా తాలూకాలోని కొండజాతులకు వైద్య విద్యా సౌకర్యాలు లేకుండావున్నాయి. తుని తూర్పుగోదావరిలో ముఖ్యమైన వ్యాపార కేంద్రం. ఈపట్టణం వరదవలన దెబ్బతినకుండా ప్రభుత్వం శ్రద్ధవహించాలి. తుని తాలూకా సముద్రప్రాంతంలో వుండే జాలర్లకు విద్య, వైద్య సౌకర్యాలు కలుగచేయాలి. కత్తిపూడి రోడ్డును, ఏజెన్సీ రస్తాలను వేయాలి.

రైతులను ఉద్ధరించుటకు ప్రభుత్వం జమీందారీలను రద్దు చేశారు. తరువాత రైతులకు సెస్సులు మొదలయినవి ఎక్కువైపోయాయి. రైతుకు వ్యవసాయ ఖర్చులు అధికమయ్యాయి. ఈ పరిస్థితులలో సర్‌ఛార్జి వేయటం అన్యాయం. బడ్జెటులోటును భర్తీ చేయుటకు రైతులపై పన్ను వేయటం సబబుగాదు. తాండవనది నీరును పద్నినియోగం చేయుటకు ప్రభుత్వం శ్రద్ధవహించాలి. అభివృద్ధిపన్ను, సర్‌ఛార్జీలవల్ల రైతులో కానికి దెబ్బ తగులుతుంది."

శ్రీ యస్. సి. సి. ఆందోనీస్వామి (సోషలిస్టు-చూలై): అధికారంలో వున్న పక్షం ఎన్నికల వాగ్దానములను అమలుజరుపుతున్నదీ లేనిదీ బడ్జెటులో తెల్లడి అవుతుంది. కాని ఈ బడ్జెటు చూస్తే కాంగ్రెసు వాగ్దానములను నిలపెట్టుకుంటున్నట్లు కనబడదు. ఈ బడ్జెటు ప్రతిపాదనలవల్ల ధనవంతులు బాగుపడి బీదవారు బాధపడుతారని నా అభిప్రాయం. పన్ను ప్రయాణీకులపై పన్ను ఇంకోవిధంగ సీల్సు టాక్సు లాంటిది ప్రపంచంలోకల్లా ఇండియాలో మోటారు వాహనములపన్ను ఎక్కువగవుందని దేశంలోకల్లా ఈ రాష్ట్రంలో పన్ను ఎక్కువగవుందని ఈ పన్ను విచారణ సంఘం తెలిపింది. కనుక ఈ పన్ను వేయటం అన్యాయం."

గోదావరి పంపిణీ స్కీములు

శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి (కమ్యూనిస్టు-రాజమండ్రి): రాయలసీమలో ప్రాజక్టుల నిర్మాణమునకు ఎకరానికి రు. 200 లు అవుతుందని ప్రభుత్వంవారు అంటున్నారు. ఇతరదేశాలనుండి ధాన్యం తెప్పించుటకు పెట్టే ధనంతో ప్రాజక్టులను నిర్మించవచ్చును. అధిక ఆహారోత్పత్తికి ప్రభుత్వం శ్రద్ధ పనిచేయటం లేదు. గోదావరి నీటిలో 93 వంతులు సముద్రం పాలు అవుతుంది. గోదావరినీటిని మాత్రం పద్వినియోగం చేసిన రాష్ట్రమును ఆహారవిషయంలో స్వయంసమృద్ధం చేయవచ్చును. గోదావరినీటిని పంపు చేసి పాగుచేయవచ్చును. పురుషోత్తపట్నంవద్ద నీటిని పంపుచేయుటకు ఏర్పాటుచేసిన 15 వేలఎకరాలు పాగు అవుతుంది. అనేక చిన్నచిన్న ప్రాజక్టులు వున్నాయి. గోదావరి ఆనకట్ట క్రింద ఆలమూరువద్ద పంపింగ్ ఏర్పాటుచేసి 10 వేల యకరాల రెండవ పంటకు నీటిని పుష్కలంచేయవచ్చును. ఈ పనులకు ఎక్కువ ఖర్చుకాదు. పనిలేనప్పుడు పేరవరం పంపింగ్ స్కీములోని పరికరాలను అవసరమైనచోటకు మార్చి నీటిని తోడుటకు వినియోగించవచ్చును. కడియంవద్ద నీటిని తోడుటకు ఏర్పాటు చేయవచ్చును.

శ్రీ ఎ. రామస్వామి రేవర్ కాంగ్రెసు తిరుచిరాపల్లి దక్షిణం): కంట్రోళ్ళవల్లనే ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెసు ఓడిపోయింది. కంట్రోళ్ళను రద్దుచేసినందుకు మంత్రివర్గమును అభినందిస్తున్నాను. మద్య నిషేధంవల్ల బీదజనం బాగుపడ్డారు. కనుక ఇంకా కట్టుదిట్టంగా మద్యనిషేధమును అమలు జరపాలి.

శ్రీ ఎస్. రాధాకృష్ణన్ (తి. శ్రీ. శీ. పంద్రూటి): ఈ బడ్జెటులో ఈస్టు ఇండియాకంపెనీ చాయలు కనిపిస్తున్నాయి కనుక బడ్జెటును మనస్ఫూర్తిగ ప్రతిఘటిస్తున్నాను. ఈ బడ్జెటువలన బీదవారిపై పన్ను పడుతోంది. అభివృద్ధిపన్ను లాండ్ రెవిన్యూ సర్‌ఛార్జి వలన ఆహార అధికోత్పత్తికి ఆటంకములు ఏర్పడుతుంది.

శ్రీ ఎస్. వెంకట్రామ అయ్యర్ (కాంగ్రెసు-అదిరామపట్నం): అభివృద్ధిపన్ను మన రాష్ట్రం అమల్లోకి వచ్చిన 1952 సం॥ నుండి అమలు జరపాలి. అభివృద్ధిపన్ను పంట విలువకు 20 రెట్లకుమించి వుండకూడదు.

శ్రీ కె. ఆర్. సంబంధం (స్వతంత్ర-మయూరం): వెనుకబడినజాతుల అభ్యున్నతికి హరిజనులకువలెనే ప్రత్యేక శాఖను ఏర్పాటుచేసి కనీసం రు. 50 లక్షలు మంజూరుచేయాలి. ప్రభుత్వం రైతులకు సౌకర్యాలు కలుగజేయాలి. ప్రభుత్వం శ్రద్ధవహించనిఎడల అనతి కాలంలో రైతులు సహాయనిరాకరణ చేసేస్థితి ఏర్పడవచ్చును. మద్యనిషేధ చట్టం అశాస్త్రీయం. దేవతలు గూడ త్రాగేవారు. కనీసం ఇప్పుడు మావవులందరినీ స్వేచ్ఛగ త్రాగనివ్వాలి.

శ్రీ బి. వైకుంఠబలిగ (కాంగ్రెసు-పాసె మెంగుళూరు): ఈబడ్జెటు జాగ్రత్తగ పరిశీలించి వ్యాయంగ తయారు చేయబడింది. మంగళూరు వాహనముల వలన వచ్చేడబ్బును నీ మింటురోడ్లకు గాను వెచ్చిస్తున్నారు. ఇందువలన రాకపోకలకు సౌకర్యం ఏర్పడుతుంది. పన్ను ప్రతిపాదనలు గూర్చి నింపాదిగ సూక్ష్మంగ పరిశీలన చేసుకోవచ్చును.

శ్రీ ముండ్లూరి గంగప్ప (కృషికర్-బళ్లారి): 'బళ్ళారిలో మంచి నీటికి చాలా సంకటంగా ఉంది. అందువల్ల నీటివసతి సౌకర్యాన్ని చెయ్యాలి. మురుగునీరు పోవటానికి ఏర్పాట్లు చెయ్యాలి. మున్సిపల్ భవనం కట్టుకోవడానికి ప్రభుత్వం విరాళంఇవ్వాలి. పల్లెలకు విద్య, వైద్య, బాట నీటి సౌకర్యాలు చెయ్యాలి. మద్యనిషేధం తీసివెయ్యాలి, బస్సుపన్ను ఉపసంహరించుకోవాలి.'

శ్రీ మాదల వీరాయణస్వామి [కమ్యూనిస్టు-ఒంగోలు]: "భూమి కిస్తు సర్‌ఛార్జి రూ 50 ల నుంచీరివిన్యూ పడుతోంది గనుక మధ్యతరగతివారిని బాధిస్తుందిగనుక దీనిపరిమితి పెంచాలి. అభివృద్ధి నిరోధకపన్ను విరాళకరం. బస్సు ప్రయాణీకులపై పన్ను తీసివెయ్యాలి. గుండ్లకమ్మ ప్రాజెక్టుగూర్చి ఏండ్లనుంచి ఆందోళన జరిగినా ప్రభుత్వం పూనుకోకుండాఉంది. మూసి, కృష్ణ, కొమ్మమూరు స్కీములుఅమలు చెయ్యాలి. వ్యవసాయకూలీ సమస్యను పరిష్కరించాలి.

శ్రీ టి. గణపతి [కాంగ్రెసు ఎలూరు]: 'మాజిల్లానుంచి దండిగా కాంగ్రెసు కానఎమ్యెల్యేలు వచ్చినా మాకు ఒక మంత్రిపదవి యివ్వకపోవడం మా జిల్లా వాసులకు భంగపాటు కల్గించినది. మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిలును రద్దు చేస్తే ఎంతో డబ్బు వృధాగా గుండా ఉంచవచ్చు. కొత్త పన్నులను వీలైనంతవరకు ఉపసంహరించుకోవాలి."

శ్రీ వి. గోవిందస్వామియాదు [స్వతంత్ర తిరువళూరు] వ్యవసాయదారులపై పన్నులు రైతులకును బాధిస్తాయి గనుక ఈపన్నులుతీసివెయ్యాలి బస్సు ప్రయాణీకులపై పన్ను తీసి ఇంకోరకంగా పన్ను వేసుకోవాలి.

ఇక్కడి శివమణ్ణ గంపిళ్లే గారు సభాధ్యక్షతన సమావేశం చారు. ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడవలసిన వారు ఉన్నందున సభ ఇవాళ మధ్యాహ్నం 8 గం నుంచి రేగం వరకు చర్చ జరుగుతుంది అని చెప్పారు.

శ్రీ హనుమంతు సత్యనారాయణదొర (కాంగ్రెసు-నరసన్నపేట) వంశధార-నాగావళి ప్రాజక్టుల క్రింద వామమార్గంగా సైనా బడ్జెటులో కేటాయించిన భాగంతో వుండేదీ. శ్రీ కాకుళం జిల్లా కేంద్ర కార్యాలయములకు త్వరలో భవనములను ఏర్పాటు చేయాలి. జిల్లాలో గ్రామాల్లో రస్తాలు, కాకపోకల సౌకర్యాలు చాలతక్కువగవున్నాయి. సర్‌ఛార్జి విధింపు ప్రమాణమును 150 వరకు పెంచాలి. లేనియెడల మా జిల్లాలో 2 లేక 8 ఎకరాల ఆసామీమీద కూడ ఈసర్‌ఛార్జి పడుతుంది. బస్సు ప్రయాణీకులపై సర్‌ఛార్జి వేయటకన్న బస్‌రూట్లను ఏలం వేసిన ప్రభుత్వానికి ఎక్కువ ధనం చేకూరుతుంది.

శ్రీ కృష్ణస్వామి అయ్యంగార్ (కాంగ్రెసు, మూనామఘుర) బడ్జెటు ప్రతిపాదనలను బలపరచారు

శ్రీ ఎస్. ఎస్. కోర్కు వేయిల్ (ప్రజాపార్టీ-బ్రహ్మవార్) మద్యనిషేధ విధానం విఫలమైనందున చట్టమును రద్దు చేయాలి. ఎంతసేపు, ఆంధ్ర తమిళ. ప్రాంతాల సంగతేగాని మా కర్ణాట ప్రాంత ప్రజక్షేమం ఎవరు విచారించక పోవటం అన్యాయం.

శ్రీ కూనిపెట్టి వెంకట నారాయణ (కృషికార్-సాలూరు) శ్రీకాకుళం జిల్లాలో మైనరు ఇరిగేషను పనులను ఏమీచేయలేదు. మా ప్రాంతం రాయలసీమ కంటె కనిష్టంగ వుంది. సాలూరులో హైస్కూలుకు ఈ నాటి వరకు భవనం ఏర్పడలేదు. బడ్జెటులో కొత్తగ పనులకు ఏర్పాటు చేయకపోగా పలులన్నింటినీ ఆపు చేయవలసిందిగ వుత్తర్వు ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఈ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా మా ప్రాంతంలో దమ్మిడీ పని జరుగలేదు. సురక్షిత మంచినీటి సప్లయి విషయమై ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రయోజనం శూన్యమైంది.

శ్రీ కాకర్లపూడి విజయరాఘవ పర్యనారాయణ పద్మనాభరాజు [ప్రోసోషలిస్టు-అలమండ]" ఈ బడ్జెటు అభివృద్ధి నిరోధక బడ్జెటు. ఆరేడు ఎకరాలవారికి గూడా భూమిశిస్తు సర్‌ఛార్జి దెబ్బకొడుతుంది. గనుక ఈపన్ను రద్దుచెయ్యాలి. విశాఖజిల్లాలో 24 మైనరు ఇరిగేషను పనులు ఉన్నా ఒక్కటి గూడా బాగు చేయుటకు ప్రభుత్వం పూనుకోలేదు. ఏటి కాల్వలు, నీటివసతులు బాగుచెయ్యాలి. విశాఖజిల్లానుంచి ఒక కాంగ్రెసు అభ్యర్థిని గూడా పంపనందున రాజగోపాలాచారిగారు ఈ విధంగా ఆగ్రహం వెల్లడించదలచుకున్నారనుకుంటాను. కృష్ణగోదావరుపుంటోట ఆసుపత్రిలో సౌకర్యాలు వృద్ధిచెయ్యాలి. దాన్ని తాలూకా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిగా మార్చాలి. సెంట్రల్ పేకమిషను సిఫారసుల ప్రకారం ఎస్. జి. బి లకు తీతం ఇవ్వాలి. రూ. 500 ల తీతం మించి ఎవ్వరికీ ఉండరాదు. పొగాకిరి రిజర్వాయరుగ ఏర్పాటు చెయ్యాలి. గోస్తనీ నదిమీద ప్రాజెక్టుకు బడ్జెటులో డబ్బు చూపించినా అక్కడ పని ఏ కించిత్తూగూడా జరగడంలేదు. అరంజేల్ కట్ట ఏర్పాటుచేయాలి. పల్లెలలో రాకపోకల సౌకర్యాలు వృద్ధిచెయ్యాలి"

శ్రీ జి. నాగభూషణం [కాంగ్రెసు-రాయదుర్గం] భూమిశిస్తు సర్‌ఛార్జి పన్ను సవరించాలి. సాంబారులోని గని ప్రదేశాలను ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకుని దానిపై పన్ను వెయ్యవచ్చు. బస్సు రూట్లవల్ల భాగ్యవంతులే లాభం పొందుతారు. గనుక వీటిని వేలం వెయ్యాలి. బస్సు పన్నును సక్రమంగా వసూలు చేస్తే కోటి రూ. లు రాగలవు. కాపీహౌటల్ లైసెన్సులు వేలం వెయ్యాలి. బివాహాలపై పన్ను వెయ్యాలి. నూరు రూపాయల వరకు వేసినా ఇచ్చుకోవడం కష్టం గాదు.

అంతటితో అధ్యక్షులు సభను మధ్యాహ్నం 8 గం. లకు వాయిదా వేశారు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 9.

బంగారం-పెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు వసరకు 1-8 ఎక్కువధరమీద పేర్కొనబడినది.		
రు. 62.10.0 పెట్టాంగారు	తులం	90.0 0
మునకు బంగారు	తులం	88.4-0
వీరవెండి	తులం	100-8 (నెత్తి) 157.0-0
వెండి	తులం	1-8 1.10.0.
వేరుశనగ (561 పొ 1-8 ఎక్కువకు గడంగుడు పెట్టిన - పేర్కొనబడినది)		
క్రొత్తపంట	రు.	132-134
కేరళగనగనూనె ఎక్కువెంబర్ నెలలో (500 పౌ.)		
కొత్త	రు.	275 280
కొబ్బరి నూనె (37½ పౌండుల గం		
అంబుమార్కు	రు.	29-8-9
ఎం ఎస్. బ్రాండ్	రు.	29-8-9
పి ..	రు.	29-0-9
పి. ఎస్. ఆర్. బ్రాండు	రు.	29-8-9
పొగాకు		
500 పౌండుల గం తాడుపు ఒకటి		310-0-0
తిరువత్తూర్	రు	
కరసాపాడుపేటా		
ఫ్యాక్టరీ	రు.	

'విశాఖపట్నంలో నౌకా నిర్మాణ పరిశ్రమ ఎంతైనా అభివృద్ధికావాలి'

'జలపుష్ప' జలప్రవేశ మహోత్సవంలో గుల్జారీలాల్ నందా అభిభాషణ

విశాఖపట్టణం, జులై 9: కేంద్రప్రభుత్వ ప్లానింగ్, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి, గుల్జారీలాల్‌నందా, ఈ ఉదయం 'జలపుష్ప' నౌకకు జలప్రవేశ మహోత్సవం జరుపుతూ, విశాఖనౌకానిర్మాణ పరిశ్రమ లాభసాటిగా పని చేయగలగాలంటే, ఇప్పటికిన్న ఎంతో అభివృద్ధి కావలసి ఉన్నదని చెప్పారు. హిందూస్తాన్ షిప్‌యార్డు కంపెనీవారు నిర్మించిన తొలి ఓడ ఇది.

ప్రజల ఆశయాలను ఎంతవరకు ప్రభుత్వం నెరవేర్చగలదు. తన ఆదాయాన్ని అభివృద్ధి చేసుకొని ప్రజోపయోగ కార్యక్రమాలను ఎంతవరకు నిర్వహించగలదు అన్నది, ప్రభుత్వ యాజమాన్యాన పనిచేసే పరిశ్రమలు జయప్రదంగా కొనసాగడంపైనే ఆధారపడి ఉంటుంది"అని నందా అన్నారు.

కేంద్రప్రభుత్వ ఉత్పత్తి శాఖా మంత్రి కె. సి. రెడ్డిగారు గూడా, యీ నౌక జలప్రవేశ మహోత్సవానికి హాజరైనారు.

ఉత్సవ సందర్భంలో వేదోక్తంగా జరుగవలసి కార్యక్రమాలు, వేదమంత్ర పఠన జరిగినవి. పుష్పమాలలతోనూ, స్వస్తిక చిహ్నాలతోనూ, నౌకశోభాయమానంగా అలంకరింపబడింది.

సింధియా నౌకా నిర్మాణశాలలో యింతవరకూ నిర్మింపబడిన నౌకలలో జలపుష్ప పదియవది. సింధియా స్టీం నావిగేషన్ కంపెనీవారివద్దనుండి, యీ నౌకాపరిశ్రమను హిందూస్తాన్ షిప్ యార్డ్ కంపెనీవారు యీసంగ్రహం మార్చినెలలో స్వాధీనం చేసుకొన్నతరువాత, నిర్మింపబడిన తొలి నౌక యిదే.

ఇదివరలో 'జలపుష్ప' అనే నౌక జలప్రవేశం జరిగిందికాని, ఆ పేరు మార్చి, జగర అని పేరుపెట్టి ఆ నౌకను, ఈస్టర్న్ నావిగేషన్‌కు అమ్మివేశారు, జలపుష్ప సింధియా స్టీం నావిగేషన్ కంపెనీకోసం ప్రత్యేకింపబడింది.

హిందూస్తాన్ షిప్ యార్డు మేనేజింగ్ డైరక్టరు ఆర్. ఎల్. గుప్తా, జలపుష్పను జలప్రవేశం చేయించవలసిందిగా, గుల్జారీలాల్ నందాను, కోరుతూ యే పరిస్థితుల్లో యీ నౌకా పరిశ్రమ నెలకొల్పబడిందీ, దొన్ని ప్రతిబంధకాలను ఎదుర్కొని పరిశ్రమ నేటికీ స్థితికి రాగలిగిందీ వివరించి, యీదేశంలో యిలాంటి ముఖ్య పరిశ్రమ యేర్పడడానికి కారకుడైన వాల్చంద్, హీరాచంద్ కుటుంబాలర్పించారు. ఇతర దేశాలతో తియారయ్యే నౌకలకు పోల్చిచూస్తే, కొన్ని లోటుదారులకు గిట్టుబాటయ్యే ధరలకు నౌకలను తియారు చేయడమే, తమ లక్ష్యమని, వీలైనంత వరకు ఖర్చులు తగ్గించి ఉత్పత్తిని పెంచి, యీ లక్ష్యాన్ని సాధించుటకు ప్రయత్నం చేస్తామని గుప్తా అన్నారు.

"నౌకా నిర్మాణను వేది, విశేష ప్రజ్ఞతో కూడుకొన్నకళ. ఈ కళలో నైపుణ్యం సాధించి, మన పరిశ్రమను లాభసాటిగా చేసుకోవాలంటే, నౌకా నిర్మాణంలో యితర దేశాల దీర్ఘకాలాను భవాన్ని మనం వినియోగించుకోవాలి" ఈఉద్దేశ్యంతోనే, ప్రసిద్ధమైన ఫ్రెంచి నౌకా నిర్మాణ సంస్థతో ఒక ఒడంబడిక కుదుర్చుకోవడం జరిగింది. భారత ప్రభుత్వ ఆహ్వానంపై, యీ సంస్థ ప్రతినిధులు 1944లో యీ నౌకా నిర్మాణశాలకు వచ్చి, సమగ్రంగా దర్యాప్తు జరిపి, యీ పరిశ్రమను అభివృద్ధి ఏర్పడానికి చాలా అవకాశమున్నదని అభిప్రాయం వెల్లడించారు. ఈ సంస్థకు చెందిన నౌకా నిర్మాణం నిపుణులు, అనుభవజ్ఞులు త్వరలోనే ఇక్కడికొలువులో ఉండగలరు. వారి నైపుణ్యాను, సాంకేతిక విజ్ఞానము, మన నౌకా పరిశ్రమాభివృద్ధికి వినియోగించుకోబడగలవు, అతిసమీపమైన పద్ధతులలో నౌకల నిర్మించుటలోను పరిపక్వమైన ధరలకు, కావలసిన పరికరాలను దిగుమతి చేసుకోవడంలోనూ త్వరలోనే ఇంజన్లు బాయిలర్లు మొదలగ

— ఏలం ప్రకటన

ఏకాంబరకుప్పం పాస్ట్రోకరు S M A పోమాన్ దండర మొదలియారు వర్గ 1949 సం॥ లో అక్టోబరు నందును, 1951 సం॥ లో మార్చి, ఏప్రిల్, మే, జూన్, జూలైలయందును ఏలం క్రింద గలిగిన ప్రకారము కుదువపెట్టి యుండు వగలను 21-7-1952 నేది శోమవారం ఉ. 10 గంటలకు ఏకాంబరకుప్పం పెద్దవీధి 1/91, A G పొన్నప్పమొదలియారు యింటి లో బహిరంగముగా ఏలము చేయబడును.

A G. పొన్నప్పమొదలియారు, ట్రస్టీ, ఆక్షనర్, ఏకాంబరకుప్పం.

బొంబయిలో మద్యనిషేధం

త్వరలో విచారణ కమిటీ

నివేదిక ప్రకటన

బొంబాయి, జూలై 7. బొంబాయి రాష్ట్రంలో మద్యనిషేధం పనిచేసిన విధానాన్ని గూర్చి పరిశీలన చేసిన శ్రీ ఎం డి భిన్సాలీ నివేదిక త్వరలో ప్రకటితం కాగలదని బొంబాయి ప్రభుత్వం నేడు ప్రకటించింది

ఈ నివేదికను గూర్చి, ఇందులోని విషయాలను గూర్చి పత్రికల్లో పడిన వార్తలు అపవ్యాఖ్యానాన, అపార్థకారకంగానున్నాయని, శ్రీ భన్సాలీ తన ఈ రిపోర్టుమ కలెక్టర్లు ఇచ్చిన సమాచారాన్ని బట్టేగాక, సంఘ సేవలలో నిమగ్నమైవున్న సంస్థల అనుభవాన్ని గ్రహించి, తాను స్వయంగా అనేక జిల్లాల్లో జానపదసీమల్లో పర్యటించి, తెలుసుకున్న విషయాలనుబట్టి రిపోర్టును తయారుచేసారు ప్రభుత్వానికి కొన్ని చేసారు అని ప్రకటనలో వ్యక్తం చేయబడింది

శ్రీ భన్సాలీ పరిశీలనను అనుసరించి మద్యనిషేధంవల్ల రాష్ట్రానికి మంచి మేలు జరిగినట్లు ఋజువవుతున్నది ముఖ్యంగా జనపదాల్లో నానకబడివున్న ప్రజలు, కార్మికులు, కర్షకులు బాగుపడ్డారు. వారి ఆర్థికస్థితి గూడా ఈ మద్యనిషేధంవల్ల బాగుపడింది. బొంబాయి అన్ని జిల్లాల్లో కల్లా త్రాగుబోతు తనం ఎక్కువ కర్జిల్లనజిల్లా డాంగ్స్‌జిల్లా. ప్రస్తుతం ఇప్పుడు అట్టి త్రాగుబోతులు చాలా మంది మద్యనిషేధం అమలు జరిగిన అనంతరం అలవాటును మార్చుకో గల్గారు ఖేడాజిల్లా జవాభా 16 ల ఇప్పుడు అద్భుత దొంగసారాయిని తయారుచేయడం, దొంగచాటుగా కల్లును. తెప్పించుకోవడం ఇవ్వన్నీ చాలా వరకు తగ్గి పోయిచాయి. పంచమహాల్ జిల్లాలో పూర్వం త్రాగుడుకు అలవాటుపడిన వబిల్లలు ఇప్పుడు దాన్ని పూర్తిగా విసర్జించి బాగుపడ్డారు. ఇక బొంబాయిలో పలిజిల్లా ఒనపదాలలో త్రాగుడు బాగా తగ్గిపోయింది తీర ప్రాంతాల్లోను, పరిశ్రమల ప్రాంతాల్లోను వున్న పట్టణప్రాంతాల్లోనుబొంబాయినగరంలోను దొంగసారాయి బట్టీలు ఎక్కువయినా, రాష్ట్రం మొత్తం మీద త్రాగుడు తగ్గిపోయింది. పల్లెపట్టులో సెభాసుభ కార్యాల సందర్భంలో త్రాగుడు ఒక ఆచారంగా వెనకబడివున్న తరగతి ప్రజల్లో వుంటూ వుండేది. ఇప్పుడు ఆ ఆచారం పూర్తిగా తొలగి పోయింది. మద్యనిషేధానికి ముందు త్రాగుబోతుల గల్లంతులు ఎక్కువ వుండేవి. ఇప్పుడు అట్టి కామ కన్పించడంలేదు ఈ విషయాలన్నింటిని శ్రీ భన్సాలీతన రిపోర్టులో ఉటంకించినట్లు ఈ ప్రకటనలో స్పష్టంచేయ పడింది.

ఇక మద్యనిషేధాని గట్టికట్టు దిట్టంతో అమలు జరపడానికి శ్రీ భన్సాలీ చేసిన సూచనలు ఇవి.

(1) మందుల్లోను ఇతర పదార్థాల్లోను తగు మేరకు ఆల్కహాల్ నువాడే విసులు బాట్లు కలిస్తూ, మితి మీరి వ ఉపయోగాన్ని ఆరికట్టటానికి అనువుగా 1949 మద్యనిషేధ చట్టాన్ని సవరించాలి.

(2) ఇట్టి మందుల కవి ఆల్కహాల్ ను దుర్వినియోగం పద్ధతులను అరికట్ట గలందులకు తగిన శాసనాన్ని ఒక దాన్ని చెయ్యాలి

(3) కోర్టులాలను సేకరించే అధికారాన్ని సహకార సంఘాల పరం చేయాలి

(4) కాటిబెల్లం తయారు చేసేందుకుగాను వ్యక్తులకు లైసెన్సులు ఇవ్వడం మానుకోవాలి

(5) దోషులకు శిక్ష, జరిమానాలు వసూలు చేయాలి. అందుకుగాను అదనపు శిక్ష విధించే పద్ధతిని మానుకోవాలి

(6) మద్యనిషేధ ప్రాంతాలలో ప్రత్యేకంగా మద్యనిషేధపు సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలి

రాయలసీమ క్షామనిధి:

మాజేరుగ్రామస్థుల సహాయం

దివితాలూకా మాజేరుగ్రామములో రాయలసీమ క్షామనివారణనిధి సేకరణకుగాను శ్రీ బాలసరస్వతి నాట్యమండలివారిచే "పాలేరు" అను నాటకము వేయబడినది. ఖర్చులు పోను వచ్చిన రు 50 లు కృష్ణాజిల్లా అయిక్యక్షామనివారణ కమిటీకి పంపడమైనదని కొపూరు కుటుంబరావుగారు తెలుపుతున్నారు.

లైసెన్సులేనిజోడుగుళ్ల పిస్తోలు

ప్రొద్దుటూరు, జూలై 1: నిన్నటి రోజున పట్టణ పోలీసువారు, ప్రొహిబిషనువారు కలసి పైగుకూరురోడ్డులో వెళ్ళుచున్న అజీజు అనువతనియొద్ద సోదాచేసి లైసెన్సులేని జోడుగుళ్ళ పిస్తోలు 78 తులాల గంజాయి పట్టుకున్నారు ఇతనిని తిరువళంలో పుంచుకుని పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి)

ధరల తగ్గుదలవల్ల సామాన్య ప్రజలకు మాత్రం లాభించలేదు

కౌన్సిల్‌లో బడ్జెట్ చర్చ సందర్భంలో ప్రకాశం పంతులుగారి అభిభాషణ

మద్రాసు, జూలై 8 మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలులో నేడు ప్రశ్నల కాలానంతరం పలువురు సభ్యులు ఆహార ధాన్యాల కంట్రోళ్లరద్దుకు హర్షాన్ని తెలుపుతూ, కొత్త పన్నులు వీలుంటే లేకుండా చెయ్యాలనీ, వీలుగాకపోతే రైతులకు భారంలేకుండా సంస్కరించాలనీ సూచించారు

ప్రకాశంపంతులుగారు కంట్రోళ్లరద్దుకు తాముహర్షించామంటూ రేషనుషాపులు ఎత్తివేసినంతమాత్రాన ప్రజలకు స్వేచ్ఛఇచ్చినట్లుగాదని, అన్నారు డాక్టర్ చెరియన్ అధ్యక్షతవహించారు

సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు బడ్జెటును బలపరుస్తూ ఇల్లా చెప్పారు - "ఆహారధాన్యాల కంట్రోలు రద్దుచేసినందుకు రాజాజీని అభినందిస్తున్నాను ఆయన ప్రభుత్వంలోకి రామడంవల్ల నే స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. కష్టాలను ఎదుర్కొనిది ఏ సదుద్యమంగాని సఫలంగాదు మద్యనిషేధం విఫలం కాలేదు. అందుచేత రద్దుచేయడమనే ప్రశ్న రాదు. కృష్ణా - పెన్నార్ ప్రాజెక్టు ఒక్కటే మదరాసు నీటి ఇక్కట్టును తీర్చగలదు. ఆంధ్రులకు ఇందుకు ఆక్షేపణ ఎందుకు? మద్రాసులో 100 కి 40 లేక 50 మంది ఆంధ్రులు వున్నారంటున్నారు ఆంధ్రప్రాంతం జలం త్రాగటానికి ఆంధ్రులకు అగ్గు వుండదు. ఆంధ్రేతరులు త్రాగటానికి నీరికి ఆక్షేపణ అవసరం. (నవ్వు) కొత్తపన్నులు కష్టమే అయినా వీటిని తిరిగి పరిశీలిస్తామనడం సంతోషకరం. సమష్టి అంగీకారం ఈ సందర్భంలో అవసరం. దేశంలో శాంతిభద్రతల రక్షణకోసం, భగవంతుని, మతాన్ని రక్షించడానికి స్థిరమైన ప్రభుత్వం అవసరం భారతదేశం ఆర్థికభావానికి ఆలయం ఆస్తికపరులంతా కమ్యూనిస్టులు ప్రబలులు అయ్యేచోట మతానికి, ఆర్థికచింతనకు ఇతరదేశాల్లో, కలిగే ఉపద్రవాన్ని గుర్తించి, భగవంతుని పేరిట, మతంపేరిట ఏకం అవాలి"

శ్రీ వి. భాష్యం అయ్యంగార్, "రాష్ట్రంలో కొన్నిచోట్ల క్షామపరిస్థితులు తాండవం చేస్తుండగా రాజాజీ ధైర్యంచేసి, కంట్రోళ్లు రద్దుచెయ్యడం ప్రశంసనీయం ఎస్ జి. ఓ. లకు, ఉపాధ్యాయులకు చేసిన సహాయం స్తుతనీయం. రాజకీయ బాధితులకు భూములు ఇచ్చే విధానం అంతం చేయడం అభినందింపదగినది. స్థిరమైనప్రభుత్వం కల్పయుతమైన ప్రభుత్వ మార్గంలో అభ్యంతరాలు కల్పించరాదని అన్ని వర్గాలను కోరుతున్నాను.

తాత్కాలికమైన బడ్జెటును పూర్వ ప్రభుత్వమే తయారుచేసింది ఈ ప్రభుత్వం దాన్ని పూర్తి చెయ్యాల్సి వచ్చింది రాయలసీమలో క్షామం ఒకటి దాపురించింది ఈ పరిస్థితులన్నీ దృష్టిలో ఉంచుకొని బడ్జెటును అన్వయించుకోవాలి ప్రభుత్వ వ్యవసాయ శాఖ వ్యవసాయదారులకు చెయ్యవలసిన సహాయం చేయడం లేదు పరిశ్రమాభివృద్ధి కేంద్రాల్లో జరిగే వ్యవహారంయాస్తి ఇందుకొక ఒక శాఖ అవసరం కనిపించదు ప్రభుత్వ పరిపాలనా యంత్రాన్ని పరిశీలించి, అవసరం శాఖలను, ఉద్యోగులను తగ్గించాలి తహసీల్దారు పదవులను తీసివేసి, జిల్లా కలెక్టర్లను, తహసీల్దారు క్రింది ఉద్యోగులతోనే వ్యవహరించవచ్చు రెవెన్యూబోర్డురద్దునుగూర్చి ప్రభుత్వం పునఃయోచన చెయ్యాలి

ప్రస్తుత విద్యావిధానమే, తెలిసైన నైపుణ్యం గ్రామాలనుంచి తరిమివేసినది గ్రామాలు నాశనమైనవి. గ్రామాల నుంచి పాలుపట్నాలకుపోయి, పట్నాలకు పట్నాలనుంచి పాలపాడి పంపించడం విచిత్రం. స్వరాజ్యం వచ్చాక మనదేశంలో శ్రేయోరాజ్యం ఏర్పడింది అంగుకు కృషిచేసేవారందరికి ప్రభుత్వం తోడ్పడాలి.

"అమెరికాకు ఇండియాకు మద్యనిషేధంలో పోలికలేదు యిక్కడ ప్రజల మద్యనిషేధాన్ని హృదయపూర్వకంగా అభిలషిస్తున్నారు. భూమి శిస్తు సర్దుబాటు బిల్లులో సుబ్రహ్మణ్యం కమిటీ సిఫార్సులను అనుసరించి మార్పు తెచ్చుకోవాలి బస్సు ప్రయాణీకులపై పన్ను కొంత సమర్థింపవచ్చు కాని భూమి శిస్తు సర్దుబాటు బిల్లులో నిహంకారాలను సమర్థింపలేదు

శ్రీ కె. భాష్యం:- "కంట్రోలు రద్దువలన రైతులకు ప్రభుత్వంకోసంగాక తనకోరకు పండిస్తున్నామనే భావం ఏర్పడుతుంది. అంగువలన ఉత్పత్తి అధికంఅవుతుంది ధరలు పెరగకుండా ప్రభుత్వం ఒక కంటకనిపెట్టి ఉండాలి. ప్రభుత్వం గ్రామప్రాతిపదికంగా మారాలి పట్నాలకు పట్టణ సౌకర్యాలు కలుగజేయాలి. కనీసం పించన తీసుకొనిన వారిని గ్రామాలకు పంపుటగూర్చి ప్రభుత్వం ఆలోచించాలి దీనికిముందు గ్రామములను నివాసయోగ్యంగా మార్చాలి కోర్టులలో పనిలేక పెరిగిపోతోంది. రెట్లు జమీందారీ రద్దుచట్టంవలన పని ఎక్కువ అయింది ఈ విషయమును ప్రభుత్వం పరిశీలించుట అవసరం కోర్టు ఫీజు చట్టములోని లోపములను పరిశీలించుటకు కమిటీని నియమించాలి లోటును భర్తీచేయుటకు ఆర్థికమంత్రి కొత్తగా పన్నులు వేశారు. ప్రభుత్వ పక్షమునకు చెందినందున బలపరచక తప్పదు. సేరములు ఎక్కువఅయ్యాయని చట్టము విధానము తప్పు అవగాహనదు మద్యనిషేధచట్టమును కట్టుదిట్టముగ అమలు జరపాలి ఉద్యోగులు మనస్ఫూర్తిగా పనిచేసిన యిప్పుడు వున్న సిబ్బందిలో సగం చాలు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలి లాండ్ రిలిన్యూ సర్ చార్జ్ మధ్యతరగతి రైతులకు భారం గా. తయారవుతుంది. పైపెచ్చు ఇది అశాస్త్రీయంగ వుంది. దీనికి వ్యవసాయదారులపై పన్ను వేయటమంటిది. బస్సు ప్రయాణీకులపై పన్నుకూడ మధ్యతరగతిపైనే పడుతుంది దీని వలన ప్రభుత్వం అప్రతిష్ఠపాలయ్యే అవకాశం వుంది. పరిపాలనను వికేంద్రీకరించి జిల్లా పరిపాలక కౌన్సిళ్లను ఏర్పాటు చేసిన పరిపాలన ఖర్చులుతగ్గి పరిపాలన సమర్థంగ జరుగుతుంది.

శ్రీ పి. ఎస్. కుమారస్వామిరెడ్డి "భూమి అభివృద్ధి పన్నును అభివృద్ధి కానున్న భూములపై వేయాలి అనే ధోరణను విరమించుకోవాలి భారత రిపబ్లిక్‌లోని గ్రామములను "గ్రామ రిపబ్లిక్ లుగ్" మార్చాలి ప్రభుత్వ కార్యాలయములను ఒక్కచోట కేంద్రీకరించకుండా వికేంద్రీకరించాలి లైబ్రరీ పన్ను వసూలు జరుగుతోంది గాని లైబ్రరీ గూర్చి ఏమైందో తెలియదు

ఇ. కె. పరమేశ్వరన్ "నిష్పక్షపాతంగ చూపే బారెవరైనా ప్రభుత్వమును అభినందించకుండా వుండలేరు. రాయలసీమలో క్షామంనిమిత్తం 6 కోట్లు ఖర్చు కాకుండావున్న బడ్జెటులోటు వుండేదిగాదని, పన్నులు వేయవలసిన అవసరం ఉండేదికాదని ఆర్థిక మంత్రి చెప్పారు చేసిన పరిశ్రమఅభివృద్ధికి సకాలంలో అవసరమగు చర్యలు తీసుకున్నందుకు, ఆహార కంట్రోళ్లను రద్దుచేసినందుకు ప్రభుత్వమును అభినందిస్తున్నాను నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల పిల్లలకు కల్పించిన విద్యా సౌకర్యాలు సార్వజనీన నిర్బంధఉచిత ప్రాథమికవిద్యకు నాందికాగలదని ఆశిస్తున్నాను. సెకండరీగ్రేడు స్కూలు టీచర్ల జీతములగూర్చి ప్రభుత్వం పరిశీలించాలి.

శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు గారు "ఈసభవారికి బయటదేశానికి ప్రజలు ఏ స్థితిలోవున్నారో తెలియజెప్పుటకు లేదాను ఆర్థికంగా రాజకీయంగ వారిస్థితిలో వున్నదీ చెప్పుతాను. దేశంలో ఆర్థికస్థితి ముఖ్యంగా రాష్ట్రి ఆర్థికస్థితి ఎల్లావుందో సభ్యులు గమనించాలి ప్రజలు ఎక్కడవున్నారు? పాలకులు ఎక్కడవున్నారు? పరిస్థితులను చక్కబరచుటకుఅవకాశం నేను లేకపోలేదు. రాజగోపాలాచారిగారు రాష్ట్రములో అధికారం వహించవలసినదుకు మాట్లాడటంలేదు ప్రకాశం పథంలోకి తొడ్డిదారిన వచ్చాడన్నారు. ప్రకాశం దొడ్డిదారిని ఎందుకువచ్చాడు. యత్కించిత్ ప్రజాసేవ చెయ్యడానికి. తినకు, తిన పనిచరులకు ప్రయోజనంకోసం రాలేదు ప్రజాసేవ నిమిత్తంవచ్చాడు"

"మంత్రులపై ఆరోపణల తెచ్చిన ఫలితంగా నేనే వాటికి బలిఅయ్యాను ఇప్పుడు కొత్తవి పత్తువచ్చింది. రాజ్యాంగంప్రకారం ప్రజ న్యాయం కోరుతోంది. రాజగోపాలాచార్లిగాని, పండిత నెహ్రూగాని, వారి సలహాదారులుగాని తమ వల్ల ఈ రాజ్యాంగాను సారంగా ప్రజల దారిద్ర్యాన్ని నివారించగలమని చెప్పగలరా? లక్షమంది జవహర్‌లాల్‌లు, పదలక్షలమంది రాజగోపాలాచార్లూ ప్రజలదారిద్రాన్ని నివారించలేరు. ఈ పద్ధతి మారాలి యంత్రాంగం మారాలి కంట్రోళ్లు రద్దయినందుకు రాజగోపాలాచారిపై అభినందినల వర్షం కురిసిపోయింది అందుకు నాకు బాధలేదు. కంట్రోలురద్దును నేనుహర్షించినవాణ్ణే కంట్రోలు రద్దుఅయిపోయాక ప్రజల స్వేచ్ఛను కళ్లారా చూశానని రాజగోపాలాచారి అన్నాడు. రాజగోపాలాచారి మనస్సులో కల్గిన ఫలితానికి నాకు సంతోషం స్వేచ్ఛబజారులో కొంటే వచ్చేదిగాదు ఇస్తే దొరికేదిగాగు. రాజగోపాలాచారిగారు గాని, వారి అనుచరులకుగాని ఆ స్వేచ్ఛ తెలిసేదిగాదు నేను కొద్దికాలమే పదవిలో ఉన్నాను. అయితే కంట్రోళ్ల రోజుల్లో నేను చూసింది? అంతా దాస్యం నేను గ్రామాలకువస్తుంటే పోలీసులు తుపాకులతో చిన్న మాటలతో వస్తున్న జనంపై పడిబోయారు ఆవార్లను చూశాను ఆప్రజ అవస్థను రాజగోపాలాచారి చూడలేదు కేషను పాలు ఎత్తేస్తే స్వేచ్ఛ వచ్చేసినటులకాదు యుద్ధకాలంలో వచ్చింది ఈ అత్యవసర ఏర్పాటు. 9 ఏళ్లు ఇవి రాజ్యంచేశాయి అరసీతి తాండవించింది ప్రజలు ఇందువల్ల సంతోషించారంటే ప్రజలు అందుకు ఎదురుదెబ్బ స్వాతంత్ర్యకిద్వాయివచ్చి రాజగోపాలాచారితో సంప్రదింపులు చేశారు రాజగోపాలాచారికి ఆయన స్వేచ్ఛ ఇచ్చారు కుదరకు ఆయన ఆ రాజగోపాలాచారిగారు ఆ విధంగా చెయ్యడానికి అతి పరిస్కారమార్గం అంతకన్న గత్యంతరంలేదు

నేను ఈ ఆర్థికస్థితిని, చిరకాలంగా గమనిస్తున్నవాణ్ణి ఆహార ధాన్యాల ధరలు అంతా ఎందుకు పడిపోయాయి ఈమాట అనేటికి ఆర్థికమంత్రి ఎందుకు నవ్వుతున్నారు దీనికి నెహ్రూ కారణమా? మీరు కారణమా? కృత్రిమంగా ప్రభుత్వం ఉంచిన ధరలు ఇక ఉండేస్థితి లేకపోయింది పెరగవలసినంతవరకూ పెరిగి తిరిగిపోతున్నవి తిరుగు ధరలవల్ల ప్రజలు లాభం ఏమన్నా పొందగల్గుతున్నారా? నేను ఈ ప్రభుత్వాన్ని కేంద్రప్రభుత్వాన్ని గూడా అడుగుతున్నాను ఈ లాభం సామాన్యుడికి పల్లెటూరి వల్లెడానికి ప్రభుత్వం మగ్గ అడ్డుపడింది. రాజాజీ మేము కలసి పనిచేశాము. ఒకరి కొకరు ప్రతికూలంగా పనిచేసుకున్నాము. ఒకరినొకరు వాకిసం చేసుకోవడానికి యత్నం చేసుకున్నాము దానిఫలితంమాట ఎల్లాఉన్నా 1861 నుంచి 53 ఏళ్లు కరెన్సీ పద్యాల విచారించాను. యాథైవర్క్ క్రితం నోట్లు 14 కోట్లే చలామణిలో ఉండేవి నేను తీవితంలో అన్ని అవస్థలూ చూశాను! ప్రకాశంగారు ఉపన్యసించడం పూర్తికాలేదు సభను బుధవారం 4 గంటలకు అధ్యక్షులు వాయిదా వేశారు.

పక్షియా మంత్రివర్గ నిర్మాణం

షా - మొస్తాదిక్ అభిప్రాయ భేదాలు

టెహ్రాన్, జూలై 7 పక్షియా ప్రధాని పదవిని డా॥ మొసాదిక్ స్వీకరించడాన్ని గూర్చి పక్షియారాజు, డా॥ మొసాదిక్ నేను ఒకనిర్ణయానికి రాలేకపోయినారు

పక్షియా పెనేక్ డా॥ మొసాదిక్‌ను ప్రధానిగా నియమించవలసిందని రాజుగారికి సూచిస్తూ, యీ విషయంలో పార్లమెంటు దిగువసభ, దొరువసభతో కలిసికాక, స్వతంత్రంగా నిర్ణయం చేసివుండటంపట్ల అభ్యంతరం తెలియజేసినందువల్ల తాను అవసరముగా తగదాలకు దిగక, డా॥ మొసాదిక్‌నే ప్రధానిగా నియమించవలసిందిగా కోరుతున్నట్లు యీ పెనేటు వారు రాజుగారికి ఉత్తరం పంపారు. ప్రధానిఅయిన అనంతరం డా॥ మొసాదిక్ కార్యక్రమం ఏమిటో పరిశీలించి, తమఓటును తెలియజేయగలమని గూడా వారు ఇందులో అన్నారు.

ఇప్పుడు యీ విధంగా పెనేటు సభ్యులు యీ పదవు పెట్టినందువల్ల డా॥ మొసాదిక్‌గాని, రాజుగాని ఈ విషయమై ఒక నిర్ణయానికి రాలేకపోయినట్లు తెలుస్తున్నది.

క్రీడారంగం:

ఇండియా-నాటింగ్ హాంక్రికెట్ డ్రా

నాటింగం, జూలై 8: బ్రిటన్‌లో పర్యటన జరుపుతున్న ఇండియా క్రికెట్ జట్టుకూ నాటింగం షైర్ జట్టుకూ జరిగిన ఆట యీ వేళ డ్రా అయింది.

మొదటి ఇన్నింగ్సులో ఇండియా చేసిన 436 పరుగులకూ, నాటింగ్‌హాం జట్టు 468 పరుగులు చేసి బదులుతీర్చుకున్నది. ఇండియా రెండవఇన్నింగ్సును ప్రారంభించి నష్టమేమీలేకుండా 16 పరుగులను సంపాదించిన తరవాతి వేళ అయిపోయింది. ఆట 'డ్రా' అయింది వాలర్లకు మహాకష్టం కలిగిస్తున్న ఇక్కడి క్రికెట్ గ్రౌండ్సులో యీ ఫలితంతప్పదని మొదటనుంచీ భావించబడుతూ వేచున్నది.

మొదటి ఇన్నింగ్సులో ఇండియా 4 వికెట్లకు 436 పరుగులుచేసి డిక్లేర్ చేసింది. నాటింగ్‌హాం స్కోరు— సింప్సన్ 39, గ్రేస్ 15, క్లాంహార్ట్ స్టాఫ్ 54, ఫుల్ (అవుటు కాలేదు) 223, స్టాక్స్ 47, గుణసేన 38, జెప్సన్ 12, బట్లర్ 8, మిడ్స్ 1, బర్టీ 2, ఎక్సట్రాలు 30, మొత్తం 468 ఇండియా బౌలర్లలో మంకడ్ 107 పరుగుల నష్టానికి 5 వికెట్లనూ, గులాంఅహ్మద్ 156 పరుగుల నష్టానికి 3 వికెట్లనూ, హజారే, దివేచాలు చెరొకవికెటునూ తీసుకున్నారు.

ఇండియా రెండవ యిన్నింగ్సులో రాయ్ 4, గైక్వాడ్ 12 పరుగులుచేశారు. ఎవ్వరూ అవుటుకాలేదు.

హైదరాబాదు హాకీ

హైదరాబాద్, జూలై 8: హైదరాబాద్ స్టేట్‌హాకీ ఎసోసియేషన్ వారు ఇక్కడ జరుపుతున్న రివ్యాండ్ కప్ టూర్నమెంటు సెమిఫైనల్సులో నేడు హైదరాబాదు సిటీపోలీసు జట్టు డక్కన్ ఏవ్వేస్ జట్టును ఓడించింది (2-0) పోలీసుజట్టు తెరపున డుండాంద బలవంతరావులు చెరొక గోలునూ చేశారు

మొదటి సెమిఫైనల్సు క్రిందటి సోమవారంనాడు సికింద్రాబాదు జింఖానాలో జరిగింది. డక్కన్ బ్లూన్‌జట్టు రైల్వే రిక్రియేషన్ జట్టును ఓడించింది. డక్కన్ బ్లూన్, సిటీపోలీసు జట్లమధ్య ఫైనల్సుఆట జూలై 15వ రైల్వే రిక్రియేషన్‌క్లబ్ గ్రౌండ్సులో జరుగుతుంది.

హైదరాబాద్ ఫుట్‌బాల్

ఇక్కడ ఈ వేళ జరిగిన రాజఫీల్డ్ లేబర్ ఫుట్‌బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్సులో రోడ్ ట్రాన్స్‌పోర్టు జట్టు డక్కన్ ఏవ్వేస్ జట్టును ఓడించి (2-1) సెమి ఫైనల్సులోకి ప్రవేశించింది. ఆట మొదలు పెట్టిన పది నిమిషాల్లో పర్యేస్ తరపున అల్బర్ట్ ఒక గోలుచేశాడు కాని, తరవాతి రోడ్ ట్రాన్స్‌పోర్టుజట్టు తరపున ఆంటోక్, ఘయూజ్ అహమ్మద్‌లు చెరొక గోలునూ చేశారు. (స్వ వి)

విశాఖపట్నం, మద్రాసులకు రైఫుల్ క్లబ్బులు

మద్రాసు, జూలై 7. జాతీయ అవాంతర సమయాల్లో యువజనులకు తోడ్పాటు తీసుకునే నిమిత్తం వారికి ఆయుధశిక్షణ నివ్వటానికి వివిధ ప్రాంతాలలోనూ రైఫుల్ క్లబ్బులను స్థాపించాలని భారతప్రభుత్వం నిశ్చయించుకున్నది. దాని ననుసరించి ఈ రాష్ట్రంలో త్వరలో నే విశాఖపట్నం మద్రాసు, కోయంబత్తూరులలో రైఫుల్ క్లబ్బులను స్థాపించటానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది.

మద్రాసులో ఏర్పడే క్లబ్బులో 72 మంది సభ్యులనుమాత్రం తీసుకుంటారు సం॥ చందా 25 రూపాయలు. సభ్యులు తాము ఉపయోగించే మందుగుండు ఖరీదును చెల్లించుకోవాలి. 18 ఏళ్లకు పైబడ్డవాళ్లు చేరవచ్చు. దరఖాస్తు ఫారాలు ఎగ్మూరు పోలీసు కమిషనర్ ఆఫీసులో దొరుకుతవి.

ఆంధ్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ సహాయార్థం ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్

బందరు, జూలై 7. బెజవాడలో స్థాపించబడిన ఆంధ్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల సహాయార్థం బందరు ఫుట్‌బాల్ అసోసియేషన్ వారునిన్నటి రోజున హిందూకాలేజ్ గ్రౌండ్సులో ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ పోటీ ఆటలు జరిపారు. మొదటి ఆట స్థానిక కాలేజీలనుండి సెలక్టుచేయబడిన 11 గురకును, బందరు పట్టణ "బి" టీమునకు జరిగింది "బి" టీమునకు ఒకగోలు చేసి కాలేజీలజట్టు గెల్చింది

రెండవ ఆట బందరు కంబైండు 11 గురకును, విజయవాడ కంబైండు 11 గురకు జరిగినది. బెజవాడ టీములో రాజమండ్రిలోజరిగిన ఫ్లడ్‌లైటు టోర్నమెంటులో విజయము గాంచినవారు గలరు ఈ పోటీ ఆట చాలా బాగుండుటయేగాక, ప్రతి నిముషము ఆశ్చర్యము, నిరుత్సాహములూ కల్గించింది ఉభయ పార్టీలు సమాన ఫక్కీలో యుండి, ప్రేక్షకులు ఆటను మెచ్చుకొనిరి. బందరుజట్టు, బెజవాడజట్టుకు 3, 1 గోల్సు చేసి గెల్చినది ఈ ఆటలకు టికెట్లువల్ల వచ్చిన ఆదాయమును కళాశాలకు పంపబడును. (స్వ. వి.)

శ్రీకాకుళం మున్సిపల్ ఉద్యోగుల పిల్లలకు విద్యా సదుపాయం

శ్రీకాకుళం, జూలై 2. స్థానిక మున్సిపల్ కౌన్సిలు, చైర్మన్ గ్రేడి వెంకట్రావు నాయుడుగారి అధ్యక్షతన సమావేశమై మ్యున్సిపాల్టీలో పని చేయుచున్న ఉద్యోగుల పిల్లలకు స్కూలు తరగతులలో కన్సెషన్ (కొంత తగ్గింపు) మంజూరు చేశారు.

స్థానిక గవర్నమెంటు కాలేజీలో సైన్సు లేబరేటరీ పెట్టుకొనుటకు మూర్కెటుకు ఎదురుగా యున్న ఎలిమెంటరీ స్కూలును యిచ్చుటకు, అందున్న ఎలిమెంటరీ స్కూలును పూర్ పిల్లలు లోనికి మార్చుటకు తీర్మానించారు. (స్వ వి)



పెద్ద బిళ్ళ

కాబట్టే ఇది మీకూ మీ ఇంటిల్లిపాదికీ మంచిది

కాంతి ఆసియా అంతకూ ఒకే ఒక్కటి, అత్యంతాధునికమై అఖండంగా ఉత్పత్తి చెయ్యగల యంత్రాగారంలో తయారు చెయ్యబడింది గనుకనే మేలైనది.

ఉత్పత్తిలో పాటించిన పారుపరిశుభ్రతాన్ని మీ చెబ్బుకు హెచ్చు పట్టు రూపేణా మీకు అందజేయబడుతున్నది గనుకనే కాంతి బిళ్ళ యితర రకముల పట్టుకంటె పెద్దది.

కాంతి మనోహరమైన పరిమళం కూడా కలది. మీ చర్మాన్ని సుకుమారంగా, ఆహ్లాదకరంగా ఉంచుతుంది.

స్వస్తిక్ వారి
టాయిలెట్ సబ్బు

కాంతి

ఆరోగ్యవంతమైన చర్మానికి, యవ్వనపు కళ, కాంతికి
స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, వాడాలా, బొంబాయి.

గంటలకొద్దీ ఇంపుగా, సొంపుగా, కళకళలాడుతూ ఉండేందుకు మీరు ఆదరవదగినది రెమి స్నో. టాయిలెట్ పౌడర్. ఇది చర్మమునకు, మృదుత్వము నిచ్చును. మనోహరమైన సువాసనగలది

రెమి
స్నో టాయిలెట్ పౌడర్



Distributors:
A V R A. & CO
MADRAS 1 & BOMBAY 3


కోట్లకొలది జనుల బాధ నివారిణి
తలనొప్పి, జ్వరము, పండ్లనొప్పి, వొళ్లనొప్పి, కీళ్ళ నొప్పి, మరియు నరముల నొప్పినుండి శీఘ్రనివృత్తి
ఎనాసిటిన్, క్వినైన్, కఫీన్; అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్, యీ పౌడరు బాధనివారణ కొనదుల కలయికచే అనాసిన్ పన్నెత్తెక్కువది. వెంటనే విషయములో అది సామాన్యులకుకూడా లోనం అందుబాటులో నున్నది.
ఈ పౌడరు అతిశీఘ్రముగాను, సులభముగాను నిర్మూలించుటలో దీనికిదియే సాటి ఇట్టి దివ్యౌషధము ప్రతి సాపులోను విరివిగా దొరుకునవుడు. మీరు అనవసరముగా పౌడరొందుల సమంజసముగాదు. కావ ఎల్లప్పుడు మీవద్ద అనాసిన్‌ను ఉంచుకోండి.
అనాసిన్
బిళ్ళలు
ANACIN
TABLETS
QUININE
ANACIN
INDIA
2 మాత్రల పాకెటులందు.
14 మాత్రల ట్యూబులందు.
50 మాత్రల సీసాలందు.
ఇండియాలో తయారుచేయువారు ఆయోధ్రీమానర్సు అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి 1.
వైట్ హాల

రైల్వేలోని నాన్‌గెజెటెడ్ ఉద్యోగులు

ప్రత్యేక సౌకర్యాల విషయమై ప్రభుత్వ నిర్ణయం

మదరాసు, జూలై 7: మైనూరు లాంటి మాజీ సంస్థాన రైల్వేలలోని నాన్‌గజెటెడ్ ఉద్యోగులకు ప్రత్యేక సౌకర్యాలు ఇచ్చుటకు సంబంధించి 1949 డిసెంబరులో ఇండియా ప్రభుత్వ రైల్వే అనుసరించిన విధానమును కొంతకాలం పొడిగించుటకు ఇండియా ప్రభుత్వము అంగీకరించినట్లు రైల్వే బోర్డు ఒకలేఖద్వారా శ్రీ ఎస్. గురుస్వామికి తెలియజేసింది

ఈనిర్ణయ ఫలితంగ 1950 ఏప్రియల్ 1 తేదీనాటికి 25 ఏళ్లు నిండియున్న ఉద్యోగులకు నిర్ణీత ప్రమాణములో అదనపు ఇంక్రిమెంటు ముట్టునందని శ్రీగురుస్వామి అన్నారు



మద్రాసు ఆఫీసు.
5/149, బ్రాడ్వే, జి. టి. మద్రాసు.

ఘనసారచందిని

ఎరుపు, తెలుపు, పసిమి, దుద్దుగల ఫీ. పొడుగుల వ్యాదులను అందించు చమ పీసా రు. 2/4, అమపానమునకు దండిని అత్తరు పీసా రు 1/- పోస్టేజి 12 అణాలు పి. కె ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద పమాజము, పెరిడేపి. (నెల్లూరు జిల్లా)



దియునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.
పెట్టిందబడినమూలధనం రు. 2 కోట్లు
నిలువ నిధి: రు. 67½ లక్షలు.

ఇండియా, పాకిస్తాన్, బర్మా, మలయా, హాంకాంగ్ లలో అన్ని ముఖ్య నగరములలో బ్రాంచీలును, ప్రపంచమంతటను ఏజన్సీ ఏర్పాట్లును కలిగి ఈ బ్యాంకు భారత దేశములోను, విదేశములలోను ఉత్తమమైన సేవచేయుటకు పూర్తి వసతులు కలిగియున్నది

హెడ్ ఆఫీసు: కలకత్తా.

INVEST IN OUR 3-YEAR Cash Certificates

FREE! ONE FOUNTAIN PEN WITH EACH WATCH

Each Gtd → No 17 — 2 Years — Size 13"

Bright Chrome 16/- Superior 18/
Centre Second 20/ R/Gold 22/-
15 J Chrome 35/- R/gold 40/-
No 18 — Size 7½



5 J.Chrome 30/- R/Gold 32/-
15 jewels 38/- R/Gold 42/-
No.19. — Size 10½

For Gents & Ladies
4 J.Chrome 22/- R/gold 25/-
• German Pocket Watch 12/-
• Eng Alarm Time Piece 18/-
FREE INDIA WATCH Co
POST BAG No 6724, CALCUTTA 7

కాశ్మీర్ వ్యవసాయంలో వాతపద్ధతులు

అమెరికన్ పత్రికలో వ్యాసం

న్యూఢిల్లీ, జూలై 7: "కష్టాల్లో వున్న కాశ్మీర్‌లో, కొయ్యబారిపోయిన కాశ్మీరు లోయలోవున్న కాశ్మీరు లోయలోని రైతులు వ్యవసాయిక విప్లవాన్ని జవసమావంగా పొందారు" అని క్రిస్టియన్ సైన్సుమానిటర్ పత్రిక లో ప్రత్యేక వ్యాసం వ్రాస్తూ టాక్ కరెస్ పెప్పుతున్నాడు. ఆలినివ్యాసం లో ఇలావున్నది కతాబ్దాల పర్యంతం, మొగల్ చక్రవర్తుల కాలంనుంచీ భూస్వామ్య విధానంక్రింద నలిగి పోయిన తిరువాత యిప్పుడు ఒక్కతుపాకీ కాల్పకుండా భూమిదున్నే వారు భూమియొక్క యజమానులైనారు. భారతదేశంలో చేరాలని 1947 సం॥లో నిర్ణయించుకొన్న షేక్ మహమ్మద్ అబ్దుల్లా సాధించిన మహత్కార్యమిది. స్వప్రయోజనము నపేక్షించే తాము పూర్వవ్యవస్థను సంపూర్ణంగా దూర్చివేసి భూసంస్కరణలను ప్రవేశపెట్టామని కాశ్మీరు నాయకులు నిష్కపటంగా చెప్పుతున్నారు. కాశ్మీరు భారతదేశంలో చేరాలా? లేక పాకిస్తానులో చేరాలా అనే విషయమై ఇప్పుడు జనవాక్యం తీసుకోజేయడం భారతీయూనియనుకు అనుకూలంగా వోట్లుసంపాదించడానికి యీ శీఘ్రమైన భూ సంస్కరణలను ప్రవేశపెట్టామని వారునిష్కపటంగా చెప్పుతున్నారు."

గ్రామీణ పరపతి సౌకర్యాల పరిశీలన

కమిటీ నివేదిక అక్టోబరు ఆఖరుకు తయారవుతుంది

న్యూఢిల్లీ, జూలై 7: రిజర్వుబాంకు యాజమాన్యాన ఎ. డి. గోర్వాలా కమిటీ జరుపుతున్న అఖిలభారత గ్రామీణ పరపతి పరిశీలన త్వరలో పూర్తి అవుతుందనీ, నివేదిక అక్టోబరు ఆఖరుకు తయారవుతుందనీ ఆర్థికమంత్రి సి. డి. దేశముఖ్ నేడు పార్లమెంటులో ప్రశ్నోత్తర సమయంలో తెలియచేశారు. ఈ కమిటీలో ఇంకా బి. ఆర్. శెంకటప్పయ్య, ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్, రిజర్వుబాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, రిజర్వుబాంకు ఆర్థిక సలహాదారుకూడా సభ్యులనీ, వీరు గ్రామీణ ఋణస్థితి, సాధారణ పరపతి అవసరాలు, పొదుపుయోగ్యాలూ మొదలైనవన్నీ పరిశీలిస్తారనీ కూడా చింతామణిగారు చెప్పారు.

జాతీయవస్తు ప్రదర్శనాలయ స్థావరం

జాతీయవస్తు ప్రదర్శనాలయం న్యూఢిల్లీలోని జైపూర్ భవనంలో ఏర్పాటు చేస్తారనీ, ఇందుకై అధివసం స్వాధీనం చేసుకొంటున్నారనీ పార్లమెంటరీ కార్యదర్శి కె. డి. మాలవీయ అన్నారు. వస్తు ప్రదర్శనాలయం ఏర్పాటు సందర్భంలో ప్రభుత్వం వేసిన ప్రణాళిక క్రింద ఇప్పటికి రూ. 8,40,972/-లు ఖర్చు అయినదని కూడా అయన చెప్పారు.

ప్రభుత్వం ఇప్పుడు దేశంలోని యువజన సంస్థల విషయమైకూడా పరిశీలన జరిపిస్తున్నారని కూడా వారు అన్నారు.

వాణిజ్య పంటలపై పన్ను రద్దు చేయాలి

మరాఠ్వాడా రైతుల కోరిక: ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, జూలై 7: వాణిజ్య పంటలపై పన్ను విధింపును విరమించడానికి తాము సిద్ధంగా వున్నామని, దీనికి సంబంధించిన బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టరనీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణ రావుగారు నేడు మరాఠ్వాడా రైతులకు తెలియచేశారు.

దీనికి బదులుగా పరుకు అమ్మకం అప్పుడు నూటికి 10-2-0 చొప్పునవసూలు చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.

మరాఠ్వాడా రైతులు 500 మంది యునైటెడ్ పీపుల్స్‌పార్టీ పీపుల్స్ డెమోక్రాటిక్ ఫ్రంటుల ఆధ్వర్యాన తమ కోరికలు విన్నవించుకోవేందుకు శాసనసభవద్దకు వెళ్లి ప్రయత్నించారు. వీరికి కంగారెడ్డి (సో) అర్జాన్ హుస్సేన్ (పి. డి. యఫ్.) నాయకత్వమువహించారు. శాసనసభకు 500 గజాల చుట్టుపట్ల ప్రదర్శనాలూ, ఊరేగింపులూ జరపరాదన్న నిషేధాజ్ఞ సారం పోలీసులు ఆహద్దుల్లో వారిని నిలిపివేశారు. వారినాయకులైన శాసన సభ్యులను మాత్రం లోనికిపోనిచ్చారు వారు ముఖ్యమంత్రికి విజ్ఞాపిక సమర్పించి రైతులు వచ్చారని చెప్పగా ముఖ్యమంత్రి కాంటనే రైతుల వద్దకువచ్చి వారుచెప్పింది శ్రద్ధగా విన్నారు. భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో మరాఠ్వాడాకుప్రాధాన్యమిస్తామన్నారు. రైతులు కోరినప్రకారం పటేల్ పట్వారీల వారసత్వపద్ధతి రద్దుచేసే బిల్లు శాసనసభ ఈ పారి సమావేశంలో ప్రవేశపెడతామన్నారు అమ్మకం పన్నును 2 పైసలు తగ్గించే విషయమై ఆలోచిస్తామన్నారు. రైతులను భూములనుంచి తొలగించడం విపరీతంగాజరుగుతున్నదన్న విషయమై పరిశీలించేందుకు రిజర్వుబోర్డుపెంబరు పి. వి. సుబ్బారావు గారిని పంపుతామన్నారు. (స్వ. వి.)

హైదరాబాదులో ఆహార సత్యాగ్రహం

11 మంది సోషలిస్టు కార్యకర్తల అరెస్టు

హైదరాబాదు, జూలై 7 ఆహార సత్యాగ్రహం సందర్భంలో నేడు 11 మంది అరెస్టుఅయారు వీరు ఆహారధరల పెరుగుదల విషయమై శాసనసభ స్పీకరుకు విజ్ఞాపిక అందజేయగోరి, పూరిగింపులో శాసనసభవద్దకు పోబోగా పోలీసువారు అడ్డగించి బలయంగా దేర్పడ్డారు. ఈ 11 గురూ ఆ బలయాన్ని ఛేదించబోగా వీరిని అరెస్టుచేశారు. ఈ 11 గురి పేరు రామమూర్తినాయుడు, టి. మల్లేశ్, ఎస్ శంకర్, వి. గోపాల్, యల్. కృష్ణ, హరి, టి. రతిశ్, సింగ్. విద్యాసాగర్ పాండే, బాపిరెడ్డి కమలాబాయి, స్వరాజ్యలక్ష్మి గార్లు 2 వేల మంది పాల్గొన్న ఈవూరేగింపుకు రాష్ట్రసోషలిస్టు నాయకుడు బి ఎన్. మహదేవ్ సింగ్ నాయకత్వం వహించారు పోలీసులు నిలిపినచోట సింగ్ ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ ప్రసంగించారు అరెస్టుకు ముందు రామమూర్తినాయుడు స్పీకరుకూ అందివ్వ దలిచిన విజ్ఞాపికను శాసనసభలో సోషలిస్టునాయకుడు జి రాజారాంకు ఇవ్వగా, ఆయనతర్వాత స్పీకరుకు అందచేశారు.

వరంగల్లులో అరెస్టులు

వరంగల్లు, జూలై 8: సోషలిస్టుల ఆహార సత్యాగ్రహం సందర్భంలో నిన్న మరి 5 గురు అరెస్టుఅయారు. ఇంతవరకూ 40 మంది అరెస్టుఅయారు. వీరిలో ఎవ్వరికీ శిక్షలు వేయలేదు. నిన్నటి సత్యాగ్రహం సందర్భంలో పి. నరసింగరావుగారు ఉపన్యసిస్తూ ప్రజాసహకారం అర్థించారు

ఆహార వారం జరపటానికిగల అవకాశాలు పరిశీలించేందుకు ఒక కమిటీ ఏర్పాటయింది. ఇందులో రాధాకృష్ణ, టి. ఎల్. నరసింహారావు, రాఘులు, అబ్బాస్‌ఖాన్, అనవాల సత్యనారాయణగార్లు సభ్యులు.

పెంచికలపేట చోరీసొత్తుఆచోకీ

పెంచికలపేటలో చోరీ అయిన రూ. 20/ వేల ఆస్తి పట్టుబడింది. ఈ సందర్భంలో 18 మందిని పోలీసులు అరెస్టు చేశారు. (స్వ. వి.)

కేంద్రఆహారమంత్రి రాక

సికింద్రాబాదు, జూలై 7. కేంద్ర ఆహార మంత్రి రఫీ అహ్మద్ కిద్వాయి 17 న యిక్కడికి వచ్చి 2 రోజులుంటారని తెలిసింది.

బంగారుగనుల కంపెనీలో ప్రభుత్వ వాటాలు

హైదరాబాదు బంగారు గనుల కంపెనీలో ప్రభుత్వానికి 64 లక్షల రూపాయల వాటాలున్నాయని పరిశ్రమలమంత్రి వినాయకరావు విద్యాలంకార్ నేడు శాసనసభలో చెప్పారు. ప్రభుత్వం ఈ కంపెనికి రూ 80,99,083/- లు ఋణాలిచ్చిందనీ, ఇంతవరకూ కంపెనీ లాభాలు ప్రకటించలేదనీ కూడా చెప్పారు.

అమ్మకంపన్ను నిరసనదినం

పలువిధ అమ్మకంపన్ను విధింపుకు అసమ్మతిగా 19 న ఆర్థిక కమీషనరాక సందర్భంలో, హర్తాల్ జరపాలని ఇక్కడి వివిధ వర్తక సంఘాలు సమావేశమై తీర్మానించాయి.

వెనుకబడిన జాతులవారికి సీట్ల కేటాయింపు

ఉస్మానియా విశ్వవిద్యాలయకాలేజీలలో, ఏ కోర్సుకైనాసరే, ఉన్న మొత్తం సీట్లలో నూటికి 5 వెనుకబడిన జాతులకు కేటాయించారు. వచ్చిన దరఖాస్తులలో తెలివి తేటలనుబట్టి సీట్లు ఇస్తారు.

భద్రాచలంలో వీధి దీపముల స్థితి

భద్రాచలం, జూలై 4. ఈ పట్టణంలో వీధి దీపాలు సరిగాలేక సుమారు సం॥రంనుంచీ పట్టణం చీకటిమయంగా ఉంది. 40 దీపస్తంభాలలోను 18 స్తంభాలు అదైనా కొద్దికాలంనుటుకు, బాగా పనిచేశాయి. మా విలేఖరి తూర్పు గోదావరి ఏజెన్సీ జిల్లాబోర్డు ఉపాధ్యక్షులను కోటగిరి కొండల్రావు గారిని కలుసుకొని, యీ విషయం వారి దృష్టికి తేగా, వీధి దీపాలు సరియైన స్థితిలో లేనిమాట నిజమేనని వెంటనే దీపాల దేర్పాటుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరామని ఆయన చెప్పారు

ఇదివరకు ఉన్నవిశాఖ ముఖ్యమైన కూడలి ప్రదేశాలలో అదనంగా అదనపు స్తంభాలు ఏర్పాటు చేయాలని కొండలరావుగారు సూచించారట. వర్షాకాలంలో రాత్రిళ్ళంతా దీపాలుండడానికి వీలుగా కిరసనాయిల్ స్పెషల్‌కోటా మంజూరు చేయాలని కొండల్రావుగారు తూర్పు గోదావరి ఏజెన్సీ జిల్లాబోర్డు అధ్యక్షునికి వ్రాశారట.

గుంటూరు, జూలై 7: ఎస్. ఆర్. దాసరి, ప్రధాన కార్యదర్శి ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి ఫెడరేషను, ఇట్లు వ్రాస్తున్నారు. ఆంధ్ర విద్యార్థులు శాసనసభకు చేయు విన్నపమును 15 తేదీ మంగళవారమునాడు స్పీకరుకు అందజేయబడును. పంతకములతో కూడిన విజ్ఞప్తులన్నీ గుంటూరులోని మా కార్యాలయమునందలి తెలుగు విద్యార్థులకు సహాయము చేయుటకు చేయుచున్నకృషిని ప్రశంసించియున్నారు.

యువజన కాంగ్రెస్ భవిష్యత్తు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సూచన

విజయవాడ, జూలై 7: పతీశ్చంద్ర, అఖిలభారత యువజన కాంగ్రెస్ కార్యదర్శి, అన్ని ప్రదేశ్ కాంగ్రెసు సంఘములను, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడిని కేంద్రమున యువజనశాఖ నెలకొల్పు విషయమై సూచన లివ్వవలెనని కోరియున్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గము నిన్న నిక్కడ సమావేశము అయినప్పుడు ఈ విషయమై ఆలోచించి, దీనికి ప్రతికూల భావము తెలపినది

ఆంధ్రలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధీనమున నే ప్రదేశ్ యువజన కాంగ్రెసు పనిచేయ వలెనని ఆంధ్రదేశంలో కాంగ్రెసును బలపరుచుటకు వీలుగ నిర్మాణ కార్యక్రమములో యువజనులకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు మార్గదర్శకత్వం వహిస్తుందనీ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సూచించింది.

సంజీవరెడ్డిగారి ప్రకటన

ఎన్. వి. సుబ్బయ్యగారి విమర్శ

విజయవాడ, జూలై 7: రంగాగారు కాంగ్రెసులో లేపరుతూ చేరాలని సంజీవరెడ్డిగారు నిన్ననిక్కడ చేసిన ప్రకటనపై కృషికార్ లో కాపాడీ ఆంధ్రాశాఖ ప్రధాన కార్యదర్శి ఎన్. వి. సుబ్బయ్యగారు ఈ విధంగా వ్రాశారు. సంజీవరెడ్డిగారి అనవసర ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తున్నది రంగాగారు కాంగ్రెసులో చేరాలని తహతహలాడుతున్నట్లు ఈ ప్రకటన ధ్వనిస్తున్నది. రెడ్డిగారు మొన్నటి జనరల్ ఎన్నికల ఫలితాలను ఈపాఠాలను తెలుసుకోవడానికి. విముఖంగా వున్నట్లున్నారు ప్రజాశ్రేయస్సు విషయమై ఎట్టి జాగ్రతా లేకుండా చేసే ఇట్టి ప్రకటనలు ఎవరికీ గౌరవం కూర్చవు.

పూర్వ కాంగ్రెస్ వాదులకు కాంగ్రెస్ స్వాగతం

విజయవాడ, జూలై 7: లోగడ అనేక కారణాలవల్ల కాంగ్రెస్ నుంచి వైదొలగినవారికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ స్వాగతమిస్తుందని భారతజాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లాల్ బహదూర్ శాస్త్రిగారు ఇటీవల తిరిగి కాంగ్రెస్‌లో చేరిన అయ్యదేవర కాళేశ్వరరావుగారికి వ్రాసినలేఖలో తెలిపియున్నారు. శాస్త్రిగారింకనూ ఇట్లు వ్రాసియున్నారు. గతములో దేశమునకు మీరుచేసిన ఘనమగుసేవలదృష్ట్యా మీకు ప్రత్యేకము స్వాగతమిచ్చుచున్నాము. మీరుకుంటబడుట కాంగ్రెసుపంథకులు లాభపడునని విశ్వసించుచున్నాను.

విల్లివాకంస్కూలుకు సహాయం

విజయవాడ, జూలై 7: సయీదా బహీదాలు విల్లివాక్కంలోని కనకదుర్గా హైస్కూలు సహాయార్థము గత రాత్రి ఇచ్చట నృత్యప్రదర్శనము చేసినారు. మద్రాసు సెక్రటేరియట్ ఆంధ్రసభ్యులు ఇందు నిమిత్తమే 'డాక్టరుగారి వృత్తిధర్మం' అనే నాటకం ప్రదర్శించినారు. కృష్ణాజిల్లా కలెక్టరు కె. శ్రీనివాసన్‌గారు ఈ ప్రదర్శనముల కధ్యక్షత వహించుచు సెక్రటేరియట్ సిబ్బందిలోని ఆంధ్రాశాఖ మద్రాసునగరమునందలి తెలుగు విద్యార్థులకు సహాయము చేయుటకు చేయుచున్నకృషిని ప్రశంసించియున్నారు.

దక్షిణరైల్వే సిబ్బంది

పాకాలశాఖవారి సభ

తిరుపతి, జూలై 4: దక్షిణ రైల్వే సిబ్బంది యూనియన్ పాకాలశాఖ వారి వార్షికసభ, జూలై 29 వ తేదీన అలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి యస్. గురుస్వామిగారి అధ్యక్షతన జరిగింది.

సి. మానిలామణిగారు పతాకోత్సవం జరిపారు. దక్షిణ రైల్వే సిబ్బంది యూనియన్ ప్రధానకార్యదర్శి టి. ఎ ఆనందం, సభను ప్రారంభించారు. కరువుధరల్యాన్ని జీతంతో కలిపివేయడం 1931 నుంచీ ఉన్న సిబ్బంది జీతాలను పునర్నిర్ణయించడము మొదలగు సమస్యలపై, యీ నెల మధ్యంలో, రైల్వేబోర్డునుంచి సమాధానం రావచ్చునని ఆనందం చెప్పారు.

రైల్వేపనివారంతా, ఫెడరేషన్‌లో చేరి సంఘబలాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాకాలశాఖకు యీదినవ కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు టి. ఎస్. శ్రీనివాసన్ కార్యదర్శి ఎం. గోవిందాచారి ఎన్ ముత్తురెడ్డి (సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీసభ్యుడు) సహాయ కార్యదర్శులు యం ఏకాంబరం ఎ బాలసుందరం కోశాధికారి కె. విశ్వనాథం మిగతా సభ్యులు యం. ఆజీల్ ఆలి, యన్. కృష్ణయ్య, యన్. కె రావు- దామోదరన్, యం కామన్.

హిందూస్థాన్ నౌకా కేంద్రం

నిర్మించిన తొలి ఓడ

విశాఖపట్నం, జూలై 7: హిందూస్థాన్ నౌకా నిర్మాణకేంద్రం నిర్మించిన తొలి ఓడ జలప్రవేశోత్సవం రేపు బుధవారం జరుగుతుంది.

కడపజిల్లా క్షామ నివారణ కమిటీ

ఇంతవరకూ జరిగిన పనులుగురించి కలెక్టరు సమీక్ష

కడప, జూలై 4. ఇచటల ఈ జిల్లా క్షామనివారణ సంఘ సమావేశం, జిల్లాకలెక్టరు సి. సి. దేవ్సు అధ్యక్షతన జరిగింది. జిల్లాలో యింతవరకూ జరిగిన పనులను ముఖ్యంగా మంచినీటి కరవునివారణకు కూలీలకు భృతికల్పించుటకు జరిగిన కృషిని సదరుసంఘాధ్యక్షుడు (జిల్లా కలెక్టరు) వివరించారు

మే నెలలో కురిసిన 17 రుక్కుల వాన మూలంగా, జిల్లాలో పెరువులు గుంటలు, బావులు అన్నింటికి నీరు సమృద్ధిగా లభించుటచేత జిల్లాలో నీటికరవు పూర్తిగా తీరిపోయిందని, అంతర్గతం బావులను లోతు చేయడంలో, భారతసైన్యం అమూల్యమయిన సహాయంచేసిందని కలెక్టరు చెప్పారు. గ్రామాలలో నీటిసరఫరా అభివృద్ధి, రెవిన్యూ అధికారులు బావులత్రవ్వకం ప్రారంభించి 1010 పూర్తిచేశారు సబ్సిడీ స్కీముక్రింద 196 బావులు, సైన్యం చేసిన 56 బావులు లోతుచేయబడినవి. వీటన్నింటివల్లా నీటికటకటలు తీరింది.

అయితే దురదృష్టవశాత్తు రాయలోటితాలూకాలో కొన్ని ప్రాంతాలందు, నీటికరవు పూర్తిగా తీరలేదు అంచువల్ల, నీటికరవు నివారణపనులు కొనసాగింపవలసి వచ్చింది. ఏ రైతు అయినా ప్రజల ఉపయోగార్థం ఏ దైనా మంచినీటిబావిని లోతు చేయించడానికి పూనుకొన్నట్లయితే బావికి 150 రూ. ల చొప్పున సబ్సిడీ యివ్వబడుతోంది.

వర్షాలవల్ల మంచినీటికరవు తీరినప్పటికీ, కూలీల నిరుద్యోగసమస్య అలాగే ఉన్నదని, అందరికీ పనికల్పించడం యింకా తలకు మించిన పనిగానే ఉన్నదని కలెక్టరుగారు చెప్పారు. వ్యవసాయపు పనులవల్ల, కూలీలందరికీ పని దొరకడంలేదని, కాబట్టి యింకా కొంతకాలం, క్షామనివారణ పనులను కొనసాగించవలసిన అవసరం ఉన్నదని చెప్పారు చెరువు నింపడంవల్ల, వాటి మరమ్మత్తుపనులు సాధ్యంగావడంలేదు. కాలిరోడ్లు, ప్రాజెక్టులు మొదలైన పనులలో వారానికి 60 వేలమందికి పని కల్పించడమూతున్నదని అన్నారు. 406 రైతులలో 181 వేలమందికి కంజీపోయడం జరుగుతున్నదని, తెలియజేశారు. ఋణాల పద్దుక్రింద 88 లక్షలకుపైగా యివ్వడమైందని, యిందులో జీవనవృత్తి ఋణాలమొత్తమే ఎక్కువ అని చెప్పారు.

బద్వేలు, రాజంపేట, రాయలోటి తాలూకాలలో ప్రభుత్వ సంచార సౌకర్యదళాలు 8, రోగులకు సేవచేస్తున్నదని, యింతవరకూ, యిది 196 గ్రామాలలో 8591 మంది రోగులకు చికిత్స చేశాయని తెలియజేశారు.

పశువులకు కావలసినంత మేత ఉన్నదని అన్నారు.

కడపజిల్లా క్షామనివారణ నిధి

గంజికేంద్రాల అభివృద్ధికి వినియోగించమని నిర్ణయం

కడప, జూలై 8: ఈ జిల్లా ఆహారోత్పత్తి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు సి. సి. దేవ్సు అధ్యక్షతన జూన్ 30 వ తేదీన జరిగింది. క్షామ నివారణ నిధిని, కొన్ని గంజికేంద్రాలలో గంజి తోడు చేపలచారు పోయించడానికి, బీదవారికి చీరలు, దోవతులు పంచిపెట్టుటకు పసిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పాలుసరఫరా చేయడానికి వినియోగించ దలచారు.

రాష్ట్రక్షామనిధి కేంద్రకమిటీవారు 72 వేల రూ. లు తిమ అధీనంలో పెట్టినట్లు యీ డబ్బును క్షామ ప్రాంతాలలో బీదవారికోసం ఉపయోగించ దలచినట్లు, కలెక్టరు చెప్పారు. జిల్లాలో క్షామనిధిక్రింద 6,879 పనులైనట్లు తెలియజేశారు. క్షామనిధికోసం నాటకాలు వేయించి డబ్బు వసూలుచేయడానికి ప్రభుత్వం అంగీకరించలేదని చెప్పారు. వ్యవసాయపు పనులవల్ల, కూలీలందరికీ పని దొరకడంలేదని, కాబట్టి యింకా కొంతకాలం, క్షామనివారణ పనులను కొనసాగించవలసిన అవసరం ఉన్నదని చెప్పారు చెరువు నింపడంవల్ల, వాటి మరమ్మత్తుపనులు సాధ్యంగావడంలేదు. కాలిరోడ్లు, ప్రాజెక్టులు మొదలైన పనులలో వారానికి 60 వేలమందికి పని కల్పించడమూతున్నదని అన్నారు. 406 రైతులలో 181 వేలమందికి కంజీపోయడం జరుగుతున్నదని, తెలియజేశారు. ఋణాల పద్దుక్రింద 88 లక్షలకుపైగా యివ్వడమైందని, యిందులో జీవనవృత్తి ఋణాలమొత్తమే ఎక్కువ అని చెప్పారు.

బద్వేలు, రాజంపేట, రాయలోటి తాలూకాలలో ప్రభుత్వ సంచార సౌకర్యదళాలు 8, రోగులకు సేవచేస్తున్నదని, యింతవరకూ, యిది 196 గ్రామాలలో 8591 మంది రోగులకు చికిత్స చేశాయని తెలియజేశారు.

పశువులకు కావలసినంత మేత ఉన్నదని అన్నారు.

కడపజిల్లా క్షామనివారణ నిధి

గంజికేంద్రాల అభివృద్ధికి వినియోగించమని నిర్ణయం

కడప, జూలై 8: ఈ జిల్లా ఆహారోత్పత్తి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు సి. సి. దేవ్సు అధ్యక్షతన జూన్ 30 వ తేదీన జరిగింది. క్షామ నివారణ నిధిని, కొన్ని గంజికేంద్రాలలో గంజి తోడు చేపలచారు పోయించడానికి, బీదవారికి చీరలు, దోవతులు పంచిపెట్టుటకు పసిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పాలుసరఫరా చేయడానికి వినియోగించ దలచారు.

రాష్ట్రక్షామనిధి కేంద్రకమిటీవారు 72 వేల రూ. లు తిమ అధీనంలో పెట్టినట్లు యీ డబ్బును క్షామ ప్రాంతాలలో బీదవారికోసం ఉపయోగించ దలచినట్లు, కలెక్టరు చెప్పారు. జిల్లాలో క్షామనిధిక్రింద 6,879 పనులైనట్లు తెలియజేశారు. క్షామనిధికోసం నాటకాలు వేయించి డబ్బు వసూలుచేయడానికి ప్రభుత్వం అంగీకరించలేదని చెప్పారు. వ్యవసాయపు పనులవల్ల, కూలీలందరికీ పని దొరకడంలేదని, కాబట్టి యింకా కొంతకాలం, క్షామనివారణ పనులను కొనసాగించవలసిన అవసరం ఉన్నదని చెప్పారు చెరువు నింపడంవల్ల, వాటి మరమ్మత్తుపనులు సాధ్యంగావడంలేదు. కాలిరోడ్లు, ప్రాజెక్టులు మొదలైన పనులలో వారానికి 60 వేలమందికి పని కల్పించడమూతున్నదని అన్నారు. 406 రైతులలో 181 వేలమందికి కంజీపోయడం జరుగుతున్నదని, తెలియజేశారు. ఋణాల పద్దుక్రింద 88 లక్షలకుపైగా యివ్వడమైందని, యిందులో జీవనవృత్తి ఋణాలమొత్తమే ఎక్కువ అని చెప్పారు.

బద్వేలు, రాజంపేట, రాయలోటి తాలూకాలలో ప్రభుత్వ సంచార సౌకర్యదళాలు 8, రోగులకు సేవచేస్తున్నదని, యింతవరకూ, యిది 196 గ్రామాలలో 8591 మంది రోగులకు చికిత్స చేశాయని తెలియజేశారు.

పశువులకు కావలసినంత మేత ఉన్నదని అన్నారు.

కొరియా యుద్ధ ఖైదీల సమస్యపై మధ్యవర్తిత్వం

కామన్సులో ప్రశ్నలు

లండన్, జూలై 7: కొరియా యుద్ధ ఖైదీలనుగూర్చిన వివాదంలో ఉభయ పక్షాలమధ్య మధ్యవర్తిత్వం నడుపుతామని ఎవరైనా ప్రతిపాదించటం జరిగిందా? అట్టి ప్రతిపాదనలు జరిగివున్నపక్షంలో బ్రిటిష్ ప్రభుత్వం వాటి విషయమై ఏమి చేయదలచింది? అని పార్లమెంటులో ఈవేళ కార్మిక పక్ష సభ్యుడొకడు ప్రశ్నవేయగా, బ్రిటిషు ప్రభుత్వ విదేశాంశాఖా మంత్రి ఇలా సమాధానం ఇచ్చారు. ఇంతవరకు బ్రిటిషు ప్రభుత్వానికి అట్టి ప్రతిపాదనలేవీ అధికారికంగా ఎవ్వరూ చేయలేదు "

అయితే, యుద్ధవిరమణ రాయబారాలలో ఏర్పడిన ప్రతిష్టంభనను ఎలా తొలగించాలో అనే విషయమై, ఇండియా, బ్రిటన్, అమెరికా మొదలైన దేశాల ప్రభుత్వాలు పరస్పరం లోపాయికారిగా మంతనాలు జరుపుకుంటూనే వున్నట్లు ఈవేళ ఇక్కడి అధికారులవల్ల తెలియవచ్చింది.

యుద్ధఖైదీలలో స్వదేశానికి తిరిగి వెళ్ళగోరుకున్న వారినిమాత్రమే అవతలివారికి అప్పగించాలనీ, వెళ్ళగోరని వారిని ఐక్యరాజ్యాలవారు తమవద్దనే వుంచుకోవాలనీ ఉద్దేశిస్తున్నారు. తమ ఈ ఉద్దేశ్యానికి భంగం రాకుండా ప్రతిష్టంభనను తొలగించే ఉపాయం ఏదైనా వుందా అని ఈ దేశాలిప్పుడు ఆలోచిస్తున్నాయి. ఈ సందర్భంలో సెల్విన్ లాయిడ్ మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, యుద్ధఖైదీల సమస్యా పరిష్కారానికి కమ్యూనిస్టులు చేసిన కొత్త ప్రతిపాదనలనుగురించి బ్రిటిష్ అమెరికా మొదలైన దేశాల ప్రభుత్వాలమధ్య సంప్రతింపులు జరుగుతూనే వున్నాయని వెల్లడిచేశారు.

నెహ్రూ మధ్యవర్తిత్వం: లండన్‌వర్గాల హర్షం

లండన్, జూలై 7: కొరియా యుద్ధ విరమణ రాయబారాలలో తాను మధ్యవర్తిత్వం వహించగలనని భారతప్రధాని పండిట్ నెహ్రూ చేసిన ప్రతిపాదనకు బ్రిటిష్‌లోని స్వేచ్ఛకర్మ ప్రెండ్స్ సొసైటీ ఆమోదం తెలిపుచున్నది

బ్రిటిషుప్రభుత్వం ఈ ప్రతిపాదనను శ్రద్ధతో పరిశీలించి ఐక్యరాజ్యాలవారు అంతా అందులకు అంగీకరించేటట్లు కూడాలని ఆ సంఘం విజ్ఞప్తి చేసింది.

కమ్యూనిస్టుల ఆరోపణలయెడ పాకిస్తాన్ వైఖరి

కొరియాలో అమెరికా విషక్రిములను ప్రయోగిస్తున్నదనే ఆరోపణలగురించి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థద్వారాకాకుండా ఆసియాదేశాల ప్రతినిధులతో కూడిన ఒక తటస్థమైన కమీషన్‌ద్వారా దర్యాప్తు జరిపించాలని పాకిస్తాన్ ప్రభుత్వం కోరుతున్నట్లు తెలియవచ్చింది. అంటే ఈ విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం వైఖరి ఇటీవల కొంతమారినట్లు స్పష్టం అవుతున్నది. ఈ ప్రతిపాదన ఉభయ పక్షాలవారిని సంతృప్తి పరచడానికి ఉద్దేశించబడింది గా ఇక్కడి వారు వ్యాఖ్యానిస్తున్నారు.

అయితే భద్రతామండలిలోని పాకిస్తాన్ ప్రతినిధి ఈ విషయాన్ని పురస్కరించుకొని యింకా ఒక ని

దంత వైద్యులు చెప్పుచున్నారు

కాల్గేట్ టూత్ పౌడరు 2 నిముషముల దినచర్యతో దంతములను ప్రకాశవంతముగాను, మిక్కిలి



4,000 మంది దంతవైద్యులు దంతములను సహజముగా ఆరోగ్యముతో మెరియునట్లు చేయుటకు దిగువ విధానమును అంగీకరించుచున్నారు.

1 ఉదయము, రాత్రి సమయములలో 2 నిముషములు దంతధావన చేయుడు.
2 ముందు, లోపల, నమలు ప్రక్క దంతములు తోమవలెను.
3 ఎప్పుడు చిగుళ్లకు దూరముగా తోమవలెను.

కాల్గేట్ టూత్ పౌడరుతో విరువకుండా శుభ్రము చేయుచున్నచో దంతములు వయోరియాను విరోధించును.

యీ పద్ధతి వలన సులభముగా దంతములు శుభ్రపడి సహజ కాంతితో ప్రకాశించును. దంతవైద్యులు అంగీకరించిన యీ పద్ధతిని నేడే ప్రారంభించుడు!

మచ్చరునగవులన్నీ కాల్గేట్ నవ్వులే!

చల్లగానున్నా, వేడిగానున్నా ఓవల్‌టిన్ యేకాలములోనైనా చక్కని పానీయము

ఇందులో ఒక "ఓవల్‌టిన్" డబ్బా తింటే చాలు. సంవత్సరములో ఏ కాలములోనైనా రుచికరమైన పానీయము తక్షణ వేడినీళ్లు కలిగాని వేడిపాలు ఒక కప్పు ఆరోగ్యకరమ్ము 'ఓవల్‌టిన్' జబ్బులను దరికి రానీయదు పొద్దులేక్కే యెంత వేడిమిలో యధికంగానైన 'ఓవల్‌టిన్' తల్లగా త్రాగితే, వేడతేర్చి తత్ఫాలితాన్నిస్తుంది.

'ఓవల్‌టిన్' లో ఆరోగ్యాన్నిచ్చే వస్తువులను ఆలోచించండి—కలితీపి ఆవుపాలు మీగడ, వండిన బార్లీ మాల్టు. ప్రత్యేకంగా తయారైన కోకో. పౌష్టికమైన పాస్ఫరైడ్సు. విటమిన్లు కలిసియున్నవి. ఇందులో బి. డి విటమిన్లు చేరి 'ఓవల్‌టిన్'ను మరీ విలువ గలదాన్నిగా చేస్తున్నాయి.

ఈ రుచికరమైన పానీయము సంవత్సరము పొడుపునా ఆరోగ్యాన్ని కాపాడేందు కవకరించును. మీ స్టోర్సువద్ద 'ఓవల్‌టిన్' కై అడుగుడు.

డిస్ట్రిబ్యూటర్లు:-గ్రహాము బ్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

ఓవల్‌టిన్

వేడిగా లేక చల్లగా త్రాగవచ్చును

OV.395

కార్మికులసాంఘిక భద్రత: ప్రభుత్వ శ్రద్ధ

శ్రీ వి. వి. గిరిగారి హామీ

అహమ్మదాబాదు, జూలై 7. "కార్మికుల సాంఘికభద్రతకు చర్యలు గైకొనవలసినబాధ్యత తమపై వున్నదని ప్రభుత్వంవారు సంపూర్ణంగా గ్రహించియున్నారు' అని కార్మికశాఖ మంత్రి శ్రీ వి. వి. గిరి గారు నేడు యిక్కడ ప్రకటించారు.

పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ శ్రీ గిరిగారు ఇలా అన్నారు "ఇందుకు మొదటి చర్యగా కార్మికుల ప్రభుత్వ భీమాచట్టాన్ని ఢిల్లీ, కాన్పూర్లలో అమలుచేశాము. వచ్చే జనవరిలో బొంబాయి నగరంలో అమలు చేస్తారు. ఇందువల్ల 8½ లక్షల కార్మికులు లాభపడుతారు. సాధ్యమైనంతి త్వరలో ఈస్కీము యితరరాష్ట్రాల్లో గూడా జయప్రదంగా అమలు కావాలని ప్రభుత్వము వారు గాఢంగా వాంఛిస్తున్నారు. గాంధి స్మారకనిధి వారు విడుదలచేసే 54 లక్షల రూపాయిలను బొంబాయి మిల్లుయజమానుల సంఘంవారు బొంబాయి కార్పొరేషనుకు, రాష్ట్రీయప్రభుత్వానికియిస్తారు. ఈ ద్రవ్యంతో కార్మికులకు 80 పడకలుగల ఆసుపత్రి నిర్మిస్తారు. ఈ పథకాన్ని జయప్రదం చేయాలనేవాంఛ అహమ్మదాబాదులోగూడా ప్రబలివున్నది. ట్రేడ్ యూనియను ఉద్యమము సవ్యంగా, ప్రజాస్వామ్య పద్ధతి ననుసరించి అభివృద్ధి పొందాలని కోరే వారుకులందరు కార్మికులను ఐక్యం చేసే విషయమై ఆలోచించాలి."

వ్యక్తుల సంరక్షణ: ప్రభుత్వ బాధ్యత

అహమ్మదాబాదు, జూలై 8 "కడుపులో పడ్డనాటినుండి మరణించేదాకా ప్రతివ్యక్తి యోగక్షేమాన్ని ప్రభుత్వం కనిపెట్టివుండాలనే సిద్ధాంతంలో మాకు నమ్మకంవున్నది. పనిచేసేందుకు, ప్రతివానికి హక్కువున్నది. భద్రత ఆశించేహక్కు ప్రతివానికి వున్నది ఈ హక్కులను ప్రతి ప్రభుత్వం రక్షించాల్సివుంది' అని కార్మికశాఖమంత్రి శ్రీ వి. వి. గిరిగారు నిజరాతువందలి 60 ట్రేడ్ యూనియనుల ప్రతినిధులసభలో ఉపన్యసిస్తూ అన్నారు

కార్మికులు కర్షకులుగూడా తమ సంస్థలను బలపరుచుకోవాలి. ఇందుకు ప్రభుత్వం అడ్డుతగలదు. కార్మిక న్యాయస్థానాలు వుండగూడదు. పారిశ్రామికతగాదాలను కార్మికులు, యజమానులు చర్చించి పరిష్కరించుకోవాలి' అని గిరిగారు అన్నారు.

అహమ్మదాబాదు మిల్లు యజమానుల సంఘ సత్కార సభలో ఉపన్యసిస్తూ శ్రీ గిరిగారు ఇలా అన్నారు ఏ పారిశ్రామికచట్టాన్ని అయినాప్రతిపాదించడానికిముందు దానివల్ల యజమానులకు, పనివారికి యెట్టికష్టసుఖాలు కలుగుతవో నేను బాగా విచారిస్తాను. ఏ తగాదానైనా వెలుపలివారు పరిష్కరించడంకంటె అంతరంగిక పరిష్కారరీతులే సమ్మెలు లేకుండా తగాదాలను పరిష్కరించుకొనే పద్ధతిని కనుగొన్నందుకు అహమ్మదాబాదు మిల్లుయజమానులు, కార్మికులు ప్రశంసనీయులు తాము భారతజాతి యోగక్షేమాలకు బాధ్యులని చెక్కిషియన్లు తెలవాలి

సత్యాహింసలను ఆధారంచేసుకొని కార్మికోద్యమమును నడిపితే భారతదేశ కార్మికులు కార్మికుల యోగక్షేమాలకోసం పరిపాలించేరోజు వస్తుందని గిరిగారు ఆశించినట్లు యు. పి. ఐ. వారు తెలుపుతున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెట్

మద్రాసు, జూలై 8: మద్రాసు అసెంబ్లీకి కమతం షణ్ముగంగారు మళ్లీ ఎన్నికైనందున ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెటుపై తిరిగి వారినే ఉంచవలెనని కోరబడినందున, ఈ విషయమై నిర్ణయం జరిగేవరకు ఎన్నిక ఆపుచేయబడినది.

'ప్రజాస్వామ్యం బలపడాలంటే భాషారాష్ట్రాలు ఏర్పడి తీరాలి'

ప్రతిపక్షనాయకుడు విశ్వనాథంగారి వాదన: ద్విభాషాప్రాంతాలసమస్యకు పరిష్కారసూచన

మదరాసు, జూలై 8: "మదరాసు అసెంబ్లీలోని 375 మంది సభ్యులలో 200 మందికి ఆంగ్లభాషలో కార్యక్రమం జరుగుతూ ఉంటే గ్రామ్యం కాదు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉన్న మనకు ఇది శుభసూచకం గాజాలదు. మనదేశంలో ప్రజాస్వామ్యం బోధపడాలంటే పద్ధతులపై వృద్ధిపొందాలని మనం కోరుతున్నట్లయితే భాషాప్రయుక్తరాష్ట్రాలను అవశ్యం నిర్మించి తీరాల్సిందే" అని లక్ష్మీపురం యువజన సమితి అధ్యక్షుడైన నిన్న సాయంత్రం జరిగిన సమావేశంలో మద్రాసు అసెంబ్లీలోని ప్రతిపక్షనాయకులు శ్రీ విశ్వనాథం గారు భాషాప్రయుక్త రాష్ట్రాలను గూర్చి ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ విశ్వనాథంగారు ఇల్లాచెప్పారు. "మనకు స్వరాజ్యం వచ్చి పాలనా ప్రజలస్వభావములో ఇంకా పరిపాలన జరగటంలేదు. సామాన్య జనానికి వ్యవహారాలకు సంబంధించిన ఉత్తర్వులు ఇంకా ఆంగ్లభాషలోనే జరుగుతున్నాయి. కాంగ్రెసు నిర్మాణమంతా 1922 నుంచీ భాషాప్రయుక్త రాష్ట్రమనే మూలసిద్ధాంతంపై ఆధారపడిఉన్నది. 1939 లో కాంగ్రెసు కార్యసంఘంవారి వద్దకు వెళ్ళిన ఆంధ్ర రాయబారవర్గానికి మాకు చేతికి అధికారం వచ్చినతక్షణమే ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి పూనుకుంటామని కాంగ్రెసు వర్కింగు కమిటీవారు చెప్పారు. భాషాప్రయుక్తంగా రాష్ట్రాలు ఏర్పడితేనే గాని మనకువచ్చిన స్వరాజ్యం సార్థకం కాజాలదని గాంధీమహాత్ముడు చెబుతూ వచ్చారు. అయితే భాషాప్రయుక్త రాష్ట్రాలు దేశైక్యతకు భంగకరమని పండితనెహ్రూ మాట్లాడుతూ ఉండటం విపరీతంగా ఉన్నది.

మీరంతా ఏకమై ఒక్కమాట మీద ఉండండనీ, తమిళులు అంగీకారం గూడా మీరాష్ట్రనిర్మాణానికి సంపాదించండనీ పండితనెహ్రూ పదేపదే చెబుతూవుండడం అది సమస్యా పరిష్కారానికి ఎంతమాత్రం దోహదం గాదు. పరిగణా పర్యావసర్థాలకు వారి తీస్తుంది"

"ఇక ద్విభాషా ప్రాంతాలను గూర్చిన సమస్య పరిష్కారానికి ఒక మార్గం ఉంది. 100 కి 25 వంతులు పైగా భాష మాట్లాడేవారు ఉంటే ద్విభాషా రాష్ట్రాలలో అటువంటి భాషలవారికి విద్యా, సంస్కృతి వికాసాలకు ప్రత్యేక ఏర్పాటుచెయ్యవచ్చు. రెండుభాషలు ఉన్న రాష్ట్రములో రెండు భాషల్లో నూతి కార్డులు, వ్యవహారాలు జరుపుకోవచ్చు. స్విట్జర్లాండులో ఈవ్యవహారం జరుగుతోంది. ఆంధ్రరాష్ట్రం వచ్చేస్తోంది అనే వారికి తమిళులు హృదయాల్లో విత్తు వెల్లివోతున్నారు గాబోలు అనే ద్వేషం కనిపిస్తుంది. దీన్ని రోపద్వేషులకు అతీతంచేసి సక్రమంగా పరిష్కరించడం ప్రజలూ నాయకులకు గూడా క్షేమకరం శ్రేయస్కరం?

సభాధ్యక్షుడి వహించిన ఆర్. సుబ్బయ్యనాయుడుగారు మదరాసులో ఆంధ్రులూ తమిళులూ పోదరులవలె మెలగవలసి ఉన్నదనీ, మదరాసు ఆంధ్రులదీ తమిళులదీ గాదనీ, ఇది అందరిదీ అనీ అన్నారు.

పార్లమెంటులో హిందీ వాదుల అలక

ఇంగ్లీషు వాడుతున్నందుకు ఇద్దరి వాకవుటు

న్యూఢిల్లీ, జూలై 8: ఇప్పుడు పార్లమెంటులో ఇంగ్లీషు వ్యతిరేకుల అలక ప్రారంభ మయింది. పార్లమెంటువ్యవహారాలను ఇంగ్లీషులో జరుపుతున్నందుకు ఆక్షేపణ తెలుపుతూ జి. ఎస్. సాల్వాన్, భాగత్ అమీన్‌చంద్ అనే ఇద్దరు సభ్యులు ఈవేళ బడ్జెట్‌పై చర్చ జరుగుతున్నప్పుడు నిష్క్రమించారు

స్థాయిసంఘాల పునర్నిర్మాణ ఆవశ్యకత

నల్గురు పార్లమెంటు సభ్యుల ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 6: స్థాయిసంఘాల అవసరాన్ని గూర్చి, వాటి బాధ్యతలను ఎక్కువచేసి, వాటిని పునఃనెలకొల్పవలసిన పద్ధతినిగూర్చి పార్లమెంటు సభ్యులు ఒక నల్గురు నేడొక ప్రకటన చేశారు

వీరు కమ్యూనిస్టు శ్రీ ఏ. కె. గోపాలన్, సర్కార్సు పెజంట్సు పార్టీ శ్రీ హెర్, సోషలిస్టు ప్రజా పార్టీ శ్రీ దామోదరమీనన్, పీపుల్సు డెమొక్రాటిక్ పార్టీ శ్రీ రామచంద్రారెడ్డి వీరు ఈప్రకటనలో ఈ కమిటీలను గూర్చి ప్రధాన మంత్రి వెలిబుచ్చిన అభిప్రాయాలను విమర్శిస్తూ, ప్రజాస్వామ్యానికి ఇవి అవసరమని, ఇట్టి కమిటీలు వున్నాయని వాదించారు.

మధ్యప్రదేశ్ నేత మిల్లు కార్మికులు

అగస్టు 1 న ఒకరోజు సమ్మె సంకల్పం

నాగపూరు, జూలై 8: మధ్యప్రదేశ్ టెక్స్‌టైలు కార్మికుల ఫెడరేషన్ ఆగస్టు 1 వ తేదీనాడు ఒక రోజు జనసమ్మె చేయడానికి నిశ్చయించుకున్నారు. తాము ప్రభుత్వానికి మిల్లు యజమానులకు తమ కోరికలను తెలియపరుస్తూ పెట్టుకున్న మెమొరాండంమీద వారి దృష్టి పడేందుకు ఈ పని చేయబోతున్నట్లు ఫెడరేషన్ వారు స్పష్టం చేశారు.

మంగళమూర్తి అవార్డులో నిర్ణయింపబడిన సెలకు 39 రూపాయల కనీసం వేతనం చాలదని, దాన్ని గూర్చి పునః ఆలోచించవలసిందని వీరు ఆ మెమొరాండంలో కోరివున్నారు.

ఇందూరు బట్టలమిల్లు కార్మికుల సత్యాగ్రహం

వారంరోజులపాటు నిరశనవ్రత నిర్ణయం

ఇందూరు, జూలై 8: రాజకుమార్ బట్టలమిల్లులను యజమానులు మూసివేసినందుకు అసమ్మతి పూర్వకంగా కార్మికులు ప్రారంభించిన రాత్రి పగలు సత్యాగ్రహం నేడు అయిదోరోజు జరుగుతున్నది. ఉజ్జయిని నుంచి మరో 200 మంది పనివాండ్రువచ్చి నేడు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

రేపటి నుంచి మిల్లు కార్మికులు ఒక వారంరోజు నిరసనవ్రతం పట్టడానికిగూడా నేడు నిశ్చయించారు ఏడురోజుల్లోగా ఈ మిల్లులను తెరవవలసిందిగా ఉత్తర్వులు జారీ కాకపోయిన పక్షంలో, తాము గూడా ఈ సత్యాగ్రహంలో పాల్గొని, ముఖ్యమంత్రి కార్యాలయ ద్వారాలను మూసివేయగలమని హెచ్చరిస్తూ ఇందూరు పోపులిస్టుపార్టీవారు ముఖ్యమంత్రికి ఒక ఉత్తరం వ్రాశారు. ముఖ్యమంత్రి పోపులిస్టులను అట్టి పనికి పూనుకోవద్దని, మిల్లును సాధ్యమైనంత త్వరలో తెరిపించడానికి తాను ప్రయత్నించేస్తున్నానని వారికి కబురుపంపించారు.

పత్రికా విలేకరులతో ఈ వ్యవహారాన్ని గూర్చి మాట్లాడుతూ, తాను ఇప్పుడు తంద్రవాణిజ్యశాఖతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నానని, వారు ఏమి చేయవలసిందని తన్ను కోరితే అల్లా చేయడానికి సిద్ధంగా వున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. అయితే మిల్లు యజమానుల ధోరణి మాత్రం ఏ మాత్రం రాజీకి అనుకూలంగా వున్నట్లు కాన్పించదని గూడా ఆయన చెప్పారు.

జర్నలిజం డిప్లమా

మద్రాసు, జూలై 8 మద్రాసు విశ్వవిద్యాలయం వారు జూలైలో జర్నలిజం డిప్లమా (స్పెషల్ పార్టు హోండు) పరీక్షలో రిజిస్టరు కాంబడు 2 ఒక్కరే ఉత్తీర్ణులయ్యారని రిజిస్ట్రారు తెలుపుతున్నారు.

పూనా, ఇందూర్, జైపూర్లలో రేడియో స్టేషన్లు

బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి కేస్కర్ ప్రకటన

పూనా, జూలై 8. త్వరలో పూనా, ఇందూర్, జైపూర్‌లలో రేడియోస్టేషన్లను నిర్మించబడతవని బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి కేస్కర్ గారు నేడు పూనా పత్రికా రచయితలు కనను గౌరవించటానికి ఏర్పాటుచేసిన సభలో చెల్లడించారు.

రేడియో అభివృద్ధికి ప్రభుత్వం పేరుకున్న 8 సం॥ల కార్యక్రమం 5 సం॥లకు మార్చబడిందనీ, దాని ననుసరించి ఖర్చు ఎక్కువచేసి సైలెంట్ రేడియో స్టేషన్లను ఆపివేయవలసి వస్తుందనీ ఆయన తెలియజేశారు. బొంబాయి త్రివేండ్రం, షిల్లాంగ్ - గౌహాటీ, అమృతసర్, జలంధర్, అహమ్మదాబాద్ - బరోడాలను సైలెంట్ స్టేషన్లు ఉన్నవాటిగా ఆయన ఉదహరించారు.

బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీలను జాతీయ రేడియో కేంద్రాలుగా నడపటానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనీ, సైన్ పెట్టిన స్టేషన్లు ఏర్పడ్డ మీదట ప్రాంతీయావసరాలను తీర్చవలి ఉంటవి కనుక కలకత్తా మొదలైన జాలనస్టేషన్లు అఖిల ప్రాంతీయ కార్యక్రమాలను ప్రసారం చేస్తవనీ ఆయన సూచించారు.

పత్రికా నియమాలసంఘం (ప్రెస్ కమిషన్) సభ్యులపేర్లను ఈనెలలోనే ప్రకటించటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

సింహళ భారతీయుల సమస్య: ప్రధాని వైఖరి

భారతీయ కాంగ్రెస్ వర్గాల అభిప్రాయం

కొలంబో, జూలై 7: సింహళంలో భారతీయుల సమస్యా పరిష్కారానికి సేవా వాయత్తి ప్రభుత్వం చేయదలచుకున్న పని అంతే చెప్పుకోతగిందిగా ఏమీలేదని సింహళ ఇండియన్ కాంగ్రెసు వర్గాలవారు అంటున్నారు.

ఈ కాంగ్రెసువారు జూలై 11 వ పంపిన రాయబారవర్గంతో మాట్లాడుతూ, ప్రధాని సేవావాయత్తి తన ప్రభుత్వం పౌరసత్వం విషయంలో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని ఎంతమాత్రం మార్చుకోదని స్పష్టంగా చెప్పివేశారు. ఆ కాపదానికి ఎట్టి సవరణనుగాని అంగీకరించనని చెప్పివేసారుగాని, ప్రస్తుతం వున్న కొన్ని ఇబ్బందులను మాత్రం తొలగిస్తానని హామీ ఇచ్చారు. ఈ ఇబ్బందులు కాపదాన్ని అమలు జరపడంలో కన్పించిన ఇబ్బందులేగాని, భారతయులకు సంబంధించిన ఇబ్బందులు కావు.

భారతప్రభుత్వ విదేశాంగశాఖ ఖండన

న్యూఢిల్లీ, జూలై 8: అరబ్ ఆసియా రాజ్యాలతో కూడిన ఒక ప్రత్యేకమైన రాజ్యకూటమి ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టుగా కైరో పత్రికలలో పడిన వార్తలు నిరాధారమైనవని భారతప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకడు ఈవేళ స్పష్టంచేశాడు.

నూడాశాకు భారతదేశం ఒకతటస్థమైన విచారణ పంథాన్ని పంపాలనీ ఉమ్మాపార్టీ నాయకులు చేసిన ప్రతిపాదనగూర్చి ప్రస్తావిస్తు, వారిబద్ధి నుంచి తమకట్టి ప్రతిపాదన ఏదీ అధికారికంగా అందివుండలేదనీ, అయినా ఈ సమస్యను దానితో సంబంధం వున్న ఆయా దేశాలు పరస్పర సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవటమే ఉచితమైన పద్ధతిగా భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదనీ తెలియజేశారు.

శాంతికాముక రాజ్యాల కూటమి

కైరోవార్త

కైరో, జూలై 7: అరబ్ ఆసియా దేశాలూ లాటిన్ అమెరికా దేశాలతో ఇక తటస్థమైన శాంతికాముక రాజ్యాల కూటమిని నిర్మించి తద్వారా ప్రపంచ శాంతి పామరస్యాల పొందడకు కృషి చేయాలని ఇండియా ఉద్దేశిస్తున్నదనీ, ఈవిషయమై భారతప్రభుత్వం తీజిప్టుతోను ఇతర అరబ్ దేశాలతోను ఉన్నతస్థాయిలో రాయబారాలు జరుపుతున్నదనీ, కైరోపత్రికలు ఈవేళ ప్రచురించాయి. అయితే ఈ వార్త అధికారికంగా యింకా స్రవడలేదు.

జనతా రైళ్లను ఎక్కువగా నడిపే సూచన

బొంబాయి, జూలై 7: మొదటి తరగతి బండ్లలో స్థలం పరిమితంచేయడానికి ప్రత్యామ్నాయంగా ఎక్కువగా మటిల్ క్లాసు యిళ్లను జనతా క్లాసులను నడిపే సూచనను రైల్వేబోర్డువారు విచారిస్తారని తెలుస్తున్నది. తళూచన చేసినవారు విశాఖపట్టం ద్రవర్కర్ గారు వ. రైల్వే స్థానిక సలహా సంఘం వారు ఈ సూచనను రైల్వే బోర్డువారికి తెలియజేస్తారు.

— బి. ఐ. ఎస్. ఎన్. కంపెనీ, లిమిటెడ్. —

మద్రాసు - నాగపట్నం - పెనాంగ్ - సింగపూర్

ఎస్. ఎస్. "రజూలా"

మద్రాసు నుండి బయలుదేరు తేది 1952 జూలై 11
నాగపట్నం నుండి బయలుదేరుతేది 1952 జూలై 12

ప్రయాణము చేయదలచిన ప. 6 గంటల తరువాత పడవలను లోడింగు చేయబడును.

స్థీమరు యొక్క సంపిన ఏర్పాట్లు:-

మద్రాసునుండి: 11-7-52 తేదీ అర్ధరాత్రి ప్రయాణీకులను 10.0 గం॥ కు, పెనాంగు ప్రయాణీకులను వైద్యపరీక్షకు, స్థీమరులో దిగుమతికి సు 12 గంటల ముందు రావలసియుండగా 1 గంట రావలసిందని హెచ్చరిక కావలసినదిగా కోరబడియున్నారు

నాగపట్నమునుండి: 12-7-52 తేదీ అర్ధరాత్రి తరగతికి 4.6 గం॥ పెనాంగు ప. 6 గం॥

మద్రాసునుండి ప్రయాణంచేయు ప్రయాణీకులు 11.7.52 తేదీని మధ్యాహ్నము 1 గంట తరువాత పర్చిరపడుట వైద్యపరీక్షకు అంగీకరించుటకు, స్థీమరులో దిగుమతికి అనుమతింపబడతకోవచ్చును

పెనాంగు, సింగపూర్ పోర్టు హెల్త్ రెగ్యులేషనుల ప్రకారము, ప్రయాణీకులు అంతకు పోవుటకుముందు టీకాలేసుకు, కలరాకు ఇనాక్యులేషను వేయించుకొన్నట్లు ఇంటర్నేషనల్ కాపీలో తన్నివేసిన పొరలేదు. గవర్నమెంటు రేటు మరియిపర్ హెల్త్ ఆఫీసరుకే తన తరపరబడిన ప్రమాణ పత్రిపత్రాలు కలిగియుండవలెను

బిన్నీ & కో (మద్రాసు) లి॥
7, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు

మధుర కంపెనీ లిమిటెడ్,
ఫస్టులైన్ బీచి రోడ్డు,
నాగపట్నం.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

భారతదేశపు మిక్కిలి పెద్ద జాయింట్ స్టాక్ బ్యాంకు. (స్థాపితము 1911 దీనంతు)

అనుమతిపొందిన మూలధనము 6,30 00,000	చెల్లింపబడ్డ మూలధనము రు 3 14 54 250
జారీచేసిన మూలధనము రు 5,77 50,000	రిజర్వు నిధులు రు 3,98 30 808
దలాదాచేసిన మూలధనము రు 5,76 66,125	31.12.51 తారీకుకిపాడ్డు రు 125,64,20,887

హెడ్ ఆఫీసు: మహాత్మాగాంధి రోడ్డు, ఫోర్టు, బొంబాయి 1.

ఇండియాలోను, పాకిస్థాన్‌లోను, బర్మాలోను, బ్రాంచీలు, సేవింగ్సు బ్యాంకు.

మానేజింగ్ డైరెక్టరు: శ్రీ హెచ్. వి. కెస్టెన్, బి. ఏ

లండన్ ఏజెంటులు:—మెసర్సు బార్క్‌లేస్ బ్యాంకు లిమిటెడ్ మిడ్లాండు బ్యాంకు లిమిటెడ్ ది చేజ్ నేషనల్ బ్యాంక్ ఆఫ్ ది సిటీ ఆఫ్ న్యూయార్కు.

న్యూయార్కు ఏజెంటులు:-మిడ్ లాండ్ ట్రస్టుకో ఆఫ్ న్యూయార్క్, మరియు ది చేజ్ నేషనల్ బ్యాంకు ఆఫ్ ది సిటీ ఆఫ్ న్యూయార్కు. అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారం నిర్వహింపబడును వివరములు దరఖాస్తులతో తెలియజేయబడును.

దక్షిణ ఇండియాలో బ్రాంచీలు:

ఆకోలా, అంబాసా, అల్వాయి అంబాపురం, బెంగుళూరు, బెంగుళూరు కంటోన్మెంటు, బల్లారి, విజయవాడ, భీమవరం, కస్తూరు, చిదంబరం, చైనాబజారు (మద్రాసు), కాకినాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, కూనూరు, కడప, కేరంగిరి, కోవ (గోదావరి), కుంభకోణం, ఏలూరు, ఎర్నాకులం, ఈరోడ్, గుంటూరు, గుంతకల్, గుంటూరు, కరూర్, కొడాయం, కొచ్చిన్, కోవిల్‌పట్టి, కొత్తకోట, కంకోణం, కర్నూలు, మద్రాసు, మదురై మంగళూరు, మౌంట్‌రోడ్ (మద్రాసు), సైదాపేట (మద్రాసు), నందిగామ, పొల్లాచ్చి, పవర్‌పేట, క్విలన్, రామచంద్రి, రాజపాలయం (రామనాడ్ జిల్లా), సేలం, పాకూరు, శాలేపురిగూడెం, తంజావూరు, తేని, తిరువళ్ళూరి టౌన్, తిరువళ్ళూరి కంకర్, తిరుపూర్ తిరువారూర్, తిరుచిరాపల్లి, త్రిచూర్, ట్యూటికొరిన్, తిరువేంద్రం, తిరువుంపేట, వేల్లూరు, విరుదుపురం.

బ్యాంకుయొక్క సర్వీసెసు కంపెనీ ఎగిక్యూటర్ మరియు ట్రస్టీబ్యాంకింగును చేయును.





SHALIMAR PAINT, COLOUR & VARNISH CO., LTD.
POST BOX 136, MADRAS 1
Stockists: SRIPADA NARASIMHAM BROS.,
KAKINADA VIZAGAPATAM VIZIANAGRAM, BEZWADA RAJAMUNDRY

"లక్స్ టాయ్‌లెట్ సబ్బు నాచర్మమును అందముగా నుంచుచున్నది" అని వి. ఆర్. శకుంతల చెప్పుచున్నది

సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

మనోహరమైన సువాసనతోగూడిన ఈ తెల్లటి శుద్ధ సబ్బుతో మీ చర్మమును మనోహరముగా నుంచుకొనండి!

LTB 332 X72 TL

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., Madras.